మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 72 | కర్నూలు | శనివారం 05 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# యూనస్‌తో మోదీ భేటీ..

### బంగ్లాలో హిందువుల భద్రతపై ప్రస్తావన



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) బంగ్లాదేశ్ చీఫ్ అడ్వయిజర్ మహమ్మద్ యూనస్ తో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీభేటీ అయ్యారు. షేక్ హసీనా పదవీచుత్యురాలై ఇండియాలో ఆశ్రయం పొందినప్పటి నుంచి బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారుతో ప్రధాని మోదీ భేటీ కావడం ఇదే మొదటిసారి. బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా వీరురువురూ సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో బీజింగ్‌కు బంగ్లా చేరువవు తుండటం, బంగాల్లో మైనారిటీలు ముఖ్యంగా హిందువులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఉభయుల భేటీ ప్రాధాన్య తనను సంతరించుకుంది.సుస్థిర, ప్రగతిశీల, ప్రశాంత, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని, ప్రజలే కేంద్రంగా ఉంటే సంబంధాలకు భారత్ ప్రాధాన్యమిస్తుందని ఈ భేటీలో మోదీ పునరుద్ఘాటించినట్టు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రి తెలిపారు. "బంగ్లాదేశ్‌తో సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను భారత్ కోరుకుంటోందని ప్రధాని తెలియజేశారు. సరిహద్దుల్లో అక్రమ వలసలను నియంత్రించాలిని కోరారు. సరిహద్దు భద్రత, సుస్థిరత కాపాండేంజుకు చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడులపై ఆందోళనను కూడా యూనస్ దృష్టి తీసుకవెళ్లారు" అని మిస్రి తెలిపారు.ఇటీవల కాలంలో భారత్‌లోని ఈశాన్య రాష్ట్రలపై యూనస్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, చైనాకు దగ్గరవుతున్నట్టు సంకేతాలు ఇవ్వడం వంటివి చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధానితో సమావేశానికి ఎదురు చూస్తున్నట్టు బంగ్లా విదేశాంగ శాఖ ఇటీవల పేర్కొంది. 2024 ఏప్రిల్‌లో యూనస్ బంగ్లా పగ్గాలు చేపట్టారు. 2024 ఆగస్టు 5 నుంచి 2025 మార్చి 23 వరకూ 2,400కు పైగా మైనారిటీలకు సంబంధించిన ఘటనలు బంగ్లాలో చోటుచేసుకున్నాయి. హత్యలు, దహనకాండలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేయాలని బంగ్లాదేశ్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేసింది. ఈ ఘటనలపై విచారణకు ఆదేశించాలని కోరింది.


# వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్

### లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు
### వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత
### మండిపడ్డ టిడిపి నేతలు

అమరావతి,ఏప్రిల్ 4((శ్రీచక్ర) : వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్ బయటపడిందని, లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు దేనికి సంకేతమో చెప్పాలని టిడిపి డిమాండ్ చేసింది. వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత జగన్ అని దుయ్యబట్టింది. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దోకా ఇచ్చారని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మాటలు ఒకలా ఉంటే చేతలు మరోలా ఉంటాయన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ డబుల్ స్టాండ్ ప్రదర్శించిందని.. ముస్లిం సమాజంపై వైసీపీ మోసపూరిత విధానం బయటపడిందని విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నిన్నటి వరకు కబుర్లు చెప్పి నేడు మద్దుతగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గా వాడుకునే జగన్ రెడ్డి కనీసం వారి సంక్షేమం కోసం ఈ సవరణ చేయాలని చెప్పే గొంతు రాలేదని ప్రశ్నించారు. 'దేనికి నీకు అంత భయం... ఇంత పిరికివాడివా జగన్ రెడ్డి' అని నిలదీశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటనేది స్పష్టంగా చెప్పే ధైర్యం కూడా లేదా అంటూ మండిపడ్డారు. లోక్‌సభలో విప్ జారీ చేసి... రాజ్యసభలో ఎందుకు వదిలేశారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలపై వైసీపీ చిత్తశుద్ధి ఏంటో ఇప్పుడు చూపించారన్నారు. వైసీపీ ముస్లిం నాయకులంతా ఆ పార్టీని వీడాలన్నారు. 'వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పే ధైర్యం లేని వాడు మీకు నాయకుడా... సిగ్గులేదా' అంటూ నాగుల్ మీరా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై జగన్ ముస్లింలను మోసం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. వైసీపీకి స్టాండ్ అనేది లేదన్నారు. టీడీపీ ఎప్పుడు ఒకే స్టాండ్ పై ఉందని వెల్లడించారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలకు నష్టం జరగకూడదని టీడీపీ సవరణల సమయంలో చెప్పిందన్నారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు వైసీపీ అనుకూలంగా ఓటు- వేసిందన్నారు. లోక్‌సభలో బిల్లుకు వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ చేతగాని నాయకుడని విమర్శించారు. జగన్ తల్లిని చెల్లిని కాదు... ముస్లింలను మోసం చేశారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాగా.. జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయం మరోసారి బయటపడింది. వక్ఫ్ బిల్లుకు రాజ్యసభలో మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటేశారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు- నిన్నటి వరకు కబుర్లు చెప్పారు. అయితే ఎన్డీఏకు బలమున్న లోక్‌సభలో వ్యతిరేకించిన వైసీపీ... కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో అనుకూలంగా ఓటేసింది. జగన్ సూచనలతో రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎంపీలు ఓటు- వేసినట్లు తెలుస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తరువాత ఓటింగ్ తరువాత విప్.. లోక్‌సభ చరిత్రలోనే లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ తీరును జాతీయ మీడియా, బిల్లును వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలు ఎండగడుతున్న పరిస్థితి. రాజ్యసభలో మద్దతుపై మైనారిటీ- వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జగన్ మోసం చేశాడనే భావనలో ముస్లింలు ఉన్నట్లు సమాచారం. వక్ఫ్ బిల్లు మైనారిటీ-లకు వ్యతిరేకం అంటూ నిన్నటి వరకు వైసీపీ వ్యాఖ్యలు చేసి.. నేడు రాజ్యసభలో సైలెంట్‌గా మద్దతు ఇచ్చేసింది. జగన్ తీరుతో ముస్లిం వర్గాలు షాక్ తిన్న పరిస్థితి. వైసీపీ వెన్నుపోటు- రాజకీయాలపై ముస్లింలు మండిపడుతున్నారు. వ్యతిరేకిస్తున్నట్లు- స్టేట్‌మెంట్‌లు ఇచ్చి వైసీపీ మోసం చేసిందంటూ ముస్లీం వర్గాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి.

# దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

### వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవన్‌కళ్యాణ్



అమరావతి, ఏప్రిల4(శ్రీచక్ర) తాను 2008-2009 చట్టం చెప్పిన ట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కు వని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖా ్యనించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లవెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమె ంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబి ంబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోప ణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని

# ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం



అమరావతి, ఏప్రిల4(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు ఉంటే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండో బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హెూం మంత్రి అనితల పేషీలు ఉన్నాయి. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తు జరిగిందా లేదా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**యువ పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ**
**ఇప్పటికే రూ. 8.5 లక్షల కోట్లు మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చాము**
**పరిశ్రమల స్థాపనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని టాప్ లో నిలుపుతాము**
**రాష్ట్రంలో 175 ఇండస్ట్రీయల్ పార్క్ లు ఏర్పాటుకు సన్నాహాలు**
**2 నెలల్లోపే ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తాం**
**20 లక్షల మందికి ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**
**రాష్ట్ర మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్**







విజయవాడ, ఏప్రిల్ 4 (శ్రీచక్ర): ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీని తీసుకువచ్చామని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మన రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు టి.జి. భరత్, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్ మెంట్, రిలేషన్స్ శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి మరియు ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాలను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు శ్రీ. టి.జి. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని, వారికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీ తీసుకువచ్చింది కాని గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో బకాయి ఉన్న సబ్సిడీలను కూడా అతి త్వరలోనే విడుదల చేయనున్నామని మంత్రి హామి ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ ఇన్సెంటీవ్ లను అందించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నూతన పారిశ్రామిక విధానం తీసుకురావడంతో పాటు గత ప్రభుత్వం విడుదల చేసిన పాలసీకి సైతం గైడ్ లైన్స్ రూపొందించడం జరిగిందని మంత్రి టి.జి. భరత్ తెలిపారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖామాత్యులు శ్రీ. కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, అలాగే మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 ఇండస్ట్రీయల్ పార్క్ ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. కనీసం మండలానికో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనలో భాగంగా ఇప్పటి నుంచే పారిశ్రామిక అనుకూల విధానాలు అవలంభిస్తున్నామన్నారు. దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా ఇండస్ట్రీయల్ పాలసీ రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం ఆధ్వర్యంలో ముందుకు వెళుతున్నామని వివరించారు. పి-3, పి-4 విధానంలో ఇండస్ట్రీయల్ పార్క్ లను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పారిశ్రామికంగా ప్రైవేటు పార్కులు ఏర్పాటు చేయాలన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సహకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిశ్రమలు మరియు వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ కార్యదర్శి శ్రీ. ఎన్. యువరాజ్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ లో భాగంగా ఇండస్ట్రీయల్ ఏర్పాటులో ఫీల్డ్ విజిట్ ను తొలగించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఎర్లీబర్డ్ పోర్టల్ ద్వారా నూతన పారిశ్రామికవేత్తలు తమ యూనిట్ల వివరాలను అప్ లోడ్ చేయాలని సూచించారు. ఉద్యోగ కల్పనకు అధిక అవకావం ఉన్న పరిశ్రమలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్ మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎంఈ, ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్ మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 గైడ్ లైన్స్ ను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విడుదల చేశారు. అలాగే వెబ్ పోర్టల్ ను మంత్రులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎంఎస్ఎంఈడీసీ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ రావు, ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జా బాబూరావు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి గద్దం శేఖర్ బాబు, ఏపీఎంఎస్ఎంఈడిసీ సీఈవో ఎం. విశ్వ, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

### కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం

అమరావతి, ఏప్రిల4 (శ్రీచక్ర) ): వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది. కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవియా, రక్షా ఖడ్సే చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.



# సంపాదకీయం

## వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుధీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబందనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు. సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు.

# మచ్చలేని నిస్వార్ధ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్



### -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

బాబూ జగ్జీవన్ రామ్ ది ఐదు దశాబ్దాల రాజకీయ జీవితం.. మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రి? ఎన్నికల్లో ఓటమి ఎరుగని ధీరుడు,,. దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు? వివక్ష వ్యతిరేక పోరాటంలో అంబేద్కర్ కు సరిసమానుడు? ఆయనే బాబూ జగ్జీవన్ రామ్.బాబూజీగా అందరూ పిలుచుకునే జగ్జీవన్ రామ్.. 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చాండ్వాలో జన్మించారు. స్కూలు స్థాయిలోనే.. దళితుగా వివక్షను ఎదుర్కొన్నారు. దీంతో.. ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని దళితుల హక్కుల కోసమే అంకితం చేశారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాడారు. పార్లమెంటరీ సెక్రటరీ స్థాయి నుంచి? దేశ ఉప ప్రధాని వరకు అనేక పదవులు నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రివర్గంలో కొనసాగారు. అణగారిన కులాలకు ఓటు హక్కు కోసం, కనీస వేతన చట్టం అమలు కోసం ఆయన కృషి చేశారు. విద్యార్థి దశనుంచే గాంధీజీ అహింసా మార్గాన్ని ఫాలో అయ్యారు జగ్జీవన్ రామ్. 1930లో.. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. 27 ఏళ్ల వయసులోనే 1935 లో.. బీహార్ శాసనమండలి సభ్యుడిగా పొలిటికల్ కెరీర్ ను ప్రారంభించారు. స్వాతంత్ర్యానికి ముందు ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వంలో.. యంగెస్ట్ మినిస్టర్ గా ఉన్నారు. తర్వాత తొలి కేబినెట్ లో లేబర్ మినిస్టర్ గా పనిచేశారు. 1947లొ జెనీవాలో? ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. 1971లో భారత్-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఉన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలొ హరిత విప్లవం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ కు, ఇందిరాగాంధీకి విధేయుడిగా ఉన్నారు జగ్జీవన్ రామ్. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీని సపోర్ట్ చేశారు. 1977లొ కాంగ్రెస్ ను విడిచిపెట్టి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీని స్థాపించారు. తర్వాత దాన్ని జనతా పార్టీలో విలీనం చేశారు. 1977 నుంచి 79 వరకు మొరార్జీ దేశాయ్ హయాంలో ఉపప్రధానిగా పనిచేశారు. తొలి దళిత ఉప ప్రధానిగా రికార్డు సృష్టించారు. 1936 నుంచి 1986 వరకు పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగి.. వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశారు. 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేయడం కూడా ఒక రికార్డే. ఎన్ని పదవులు అలంకరించినా? ప్రధాని పీఠాన్ని ఎక్కాలన్న ఆయన కల.. కలగానే మిగిలిపోయింది. చేతికి అందినంత దగ్గరకు వచ్చి.. అంతలోనే పీఎం పోస్టు దూరమైంది. 1979లో.. లోక్ సభలో అవిశ్వాస తీర్మానంతో ప్రధాని పదవి నుంచి మొరార్జీ దేశాయ్ బలవంతంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలో ఉప ప్రధానిగా ఉన్న జగ్జీవన్ రామ్.. ప్రధాని అవుతారని అందరూ భావించారు. అయితే.. కొన్ని కారణాలతో చరణ్ సింగ్ ప్రైమ్ మినిస్టర్ అయ్యారు. జనతాపార్టీకి పార్లమెంటరీ పార్టీ నేతగానే జగ్జీవన్ రామ్ మిగిలిపోయారు. 78 ఏళ్ల వయసులో.. 1986 జులై 6న జగ్జీవన్ చనిపోయారు. 50 ఏళ్లకు పైగా రాజకీయ జీవితంలో.. మచ్చలేని నాయకుడుగా పేరున్న ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం. నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలే జగ్జీవన్ రాంను విలక్షణ నాయకుణ్ణి చేశాయి. ప్రత్యర్థులతో సైతం ఆకట్టుకోగల రాజనీతజ్ఞత, తర్కం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం. దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారు.

# మల్ రెడ్డి రాజీనామా ఆఫర్

హైదరాబాద్, ఏప్రిల్ 4, (శ్రీచక్ర) తెలంగాణ కాంగ్రెస్ లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం ను?ంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. గ్రేటర్ లో ఇంకెక్కడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. ఈ సమీకరణాలతో తనకు అవకాశం వస్తుందని మల్ రెడ్డి అనుకుంటున్నారు. అయితే మొత్తం భర్తీ చేసే సీట్లలో రెడ్డి సామాజికవర్గానికి ఒకటే ఇస్తారని భావిస్తున్నారు. ఇది .. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డికి ఇంకా.. ఒత్తిడి ఉంటే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇస్తారని భావిస్తున్నారు. ఇప్పటికి నల్లగొండ నుంచి ఇద్దరు రెడ్డి సామాజికవర్గ మంత్రులు ఉన్నారు. అందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కూడా ఒకరు.ఒకే జిల్లాకు మూడు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే .. అదీ కూడా సోదరులిద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని ఇతర రెడ్డి సామాజికవర్గం ఎమ్మేల్యేలు అంటున్నారు. అందుకే రాజీనామా చేస్తానని మల్ రెడ్డి రంగారెడ్డి అంటున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై 40,127ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 38 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. . కాంగ్రెస్ మద్దతుతో సీపీఎం అభ్యర్థి ఒక్కసారి గెలిచినప్పటికీ నేరుగా కాంగ్రెస్ నేతలు గెలుపొందలేదు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఏజీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన వరుస ఎన్నికల్లో సీపీఎం, తెలుగుదేశం, టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.అసాధ్యం అనుకున్న చోట భారీ విజాయన్ని సాధించి పెట్టానని అందుకే తనకు మంత్రి దవి ఇవ్వాలని మల్ రెడ్డి కోరుతున్నారు. మల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో కాంగ్రెస్ టికెట్‌కోసం ప్రయత్నించినప్పటికీ ఆయనను మహేశ్వరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారు. 2018లో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించగా.. టికెట్ రాకపోవటంతో 2018లో ఆయన బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2023లో విజయం ఆయన సొంతమైందిసురేఖ స్థానంలో విజయశాంతి

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యుటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యుటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

# ఈ మూల మలుపు ప్రమాదాలకు పిలుపు.

**ఏం ఆఫీస్ మూలమలుపు అంటేనే అందరికీ భయం. నాలుగు లైన్ల రోడ్ల పైన నిత్యం ప్రమాదాలే.**

గోదావరిఖని ఏప్రిల్ 4, (శ్రీచక్ర ):జి ఎం కాలనీ మూలమలుపు నిత్యం ప్రమాదాలకు నిలయ మైంది. నాలుగు లైన్ల రాజీవ్ రహదారి అయినప్పటికీ ఎప్పుడు నిత్యం ఇక్కడ ప్రమాదాలు ఏర్పడతాయి. సంబంధిత అధికారులు నాలుగు లైన్ల రోడ్ల అయినప్పటికీ ఏలాంటి రక్షణ చర్యలు విస్మరించడంతో ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా మారింది. గత కొద్ది రోజులుగా మూలమలుపు దగ్గర ప్రమాదాల జరుగుతు ఉండడంతో గోదావరిఖనిలో హాట్ టాపిక్ గా మారింది. గోదావరిఖని జీఎం కాలనీలోని మూల మలుపు పేరు వినగానే స్థానిక ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. గోదావరిఖని నుండి మంచిరాల వైపు మరియు మహారాష్ట్ర నిత్యం భారీ వాహనాలు బస్సు, లారీలు, ఆటోలు, బైకులు నిత్యం రోడ్డు రద్దీగా ఉండే ఈ ప్రాంతం. రాజీవ్ రహదారి అయిన ఫోర్ లైన్ల పై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఏలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. జీఎం కాలనీ మూల మలుపు వద్ద ఏ ప్పటికి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడ లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ జీఎం కాలనీ మూల మలుపు ఎంత ప్రమాదకరమైందంటే గతంలో ఒక వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మొత్తం మాంసం ముద్దలు అయిన సంఘట గోదావరిఖనిలో కలకలం సృష్టించిన సంఘటనలు ఉన్నాయి. మహారాష్ట్ర మంచిర్యాల, నుండి వచ్చే భారీ వాహనాలు మూలమలుపు మీద బోల్తాపడే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. జీఎం కాలనీ మూల మలుపు వద్ద ఎంతోమంది ప్రాణాల తో పాటు ఆస్తి నష్టం కూడా ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాద నివారణ రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## జవహర్ నగర్ ఆదర్శనగర్ లో పోలీసులు కార్డన్ సెర్చ్

మేడ్చల్ ఏప్రిల్ 4,(శ్రీచక్ర) మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, వికలాంగుల కాలనీ, ఆదర్శనగర్ కాలనీలో, సుమారు 130 మంది పోలీసు బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. మల్కాజ్గిరి డిసిపి, పద్మజా రెడ్డి పాల్గొన్నారు. డిసిపి మాట్లాడుతూ... రాజ కొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, ఈ కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, నివాసంగా ఇటువంటి ప్రాంతాలను ఎంచుకున్నారని అనుమానంతో తనిఖీలు చేసామని అన్నారు... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారికి, కి, ఇండ్లను అద్దెకి ఇవ్వాలన్నా సరే, ప్రజలు ఆలోచించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎటువంటి అనుమతులు లేని 17 ద్విచక్ర వాహనాలను, మద్యం బాటిల్లను సీజ్ చేసారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసిపి మహేష్, వివిధ ప్రాంతాలకు చెందిన ఏడు మంది సీఐలు, జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## భాగ్యనగరంలో ఆఫీసు స్థలాలకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 4(శ్రీచక్ర )పారిశ్రామిక రంగాలకు కీలకమైన నగరాల్లో మన హైదరాబాద్ ఒకటి. ఇక్కడ మల్టీనేషనల్ కంపెనీలు తమ ఆఫీసులను తెరిచేందుకు మొగ్గు చూపుతున్నాయి. నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక వసతులు సరిపడా ఉండడంతో హైదరాబాద్ నగరంలో వ్యాపార విస్తరణకు కంపెనీలు మొగ్గు చూపుతున్నాయి. దీంతో భాగ్యనగరంలో ఆఫీసు స్థలాలకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ప్రతి ఏడాది లక్షల చదరపు అడుగుల కార్యాలయాల స్థలాలు లీజుకు వెళ్తున్నాయి. దేశంలోని 8 ప్రధాన నగరాల్లో జనవరి- మార్చి త్రైమాసికంలో చూస్తే ఆఫీసు స్థలాల స్థల అద్దె ట్రాన్సాక్షన్లు 74 శాతం మేర పెరిగాయి. గత మూడు నెలల్లో 2.82 కోట్ల చదరపు అడు?ల ఆఫీసు స్థలాలు అద్దెకు వెళ్లినట్లు ప్రముఖ స్థిరాస్తి సేవల సంస్థ నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది.విదేశీ కంపెనీలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరచడమే డిమాండ్ పెరిగేందుకు కారణమని నివేదిక తెలిపింది. ఈ మేరకు ఇండియా రియల్ ఎస్టేట్: ఆఫీసు అండ్ రెసిడెన్షియల్ నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. 2025 తొలి త్రైమాసికంలో దేశవ్యాప్తంగా ఆఫీసు స్థలాల మార్కెట్‌కు అసాధారణ గిరాకీ ఉన్నట్లు తెలిపింది. జీసీసీ స్థలాల లీజింగ్ కొత్త గరిష్ఠాలను తాకుతున్నట్లు పేర్కొంది. భారత్‌ను దీర్ఘకాలిక పెట్టుబడి గమ్యస్థానంగా ప్రపంచం గుర్తిస్తోందని తెలిపింది.బెంగళూరు నగరంలో ఆఫీసు స్థలాల అద్దె ట్రాన్సాక్షన్లు 3 రెట్లు పెరిగినట్లు నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. గత ఏడాది జనవరి- మార్చి త్రైమాసికంలో 35 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం అద్దెకు వెళ్లగా ఈసారి 1.27 కోట్ల చదరపు అడుగుల స్థలం అద్దెకు తీసుకున్నట్లు పేర్కొంది. ఆ తర్వాత హైదరాబాద్ మాహానగరం నిలిచిందినట్లు నివేదిక వెల్లడించింది. హైదరాబాద్‌లో గత ఏడాది 30 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాలు అద్దెకు వెళ్లాయి. ఈసారి అది 31 శాతం వృద్ధితో 40 లక్షల చదరపు అడుగులకు చేరినట్లు నివేదిక తెలిపింది. అంటే దాదాపు 9 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాలు అధికంగా అద్దెకు వెళ్లాయి.ఇక పుణె నగరంలో ఆఫీసు స్థలాల అద్దె లావాదేవీల్లో 91 శాతం వృద్ధి కనబడింది. 37 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాలు అద్దెకు వెళ్లాయి. ఇక ముంబై నగరంలో 24 శాతం వృద్ధితో 35 లక్షల చదరపు అడుగులు, చెన్నై నగరంలో 56 శాతం వృద్ధితో 18 లక్షల చదరపు అడుగుల స్థలం అద్దెకు వెళ్లింది. ఢిల్లీ- ఎన్‌సీఆర్ ప్రాంతంలో గత మూడు నెలల్లో 21 లక్షల చదరపు అడుగులు, అహ్మదాబాద్‌లో 2.2 లక్షల చదరపు అడుగులు, కోల్‌కతాలో 1.6 లక్షల చదరపు అడుగుల స్థలాలు లీజుకు వెళ్లాయి

## నాసిరకం బియ్యం సరఫరా...

### ప్రజల మండిపాటు

మండపేట ఏప్రిల్ 4, (న్యూస్ పల్స్)మండపేట లో ఈ నెల సరఫరా చేసిన పి డీ ఎఫ్ బియ్యం నాసిరకం గా వుందని ప్రజలు ఆరోపించారు. మండపేట 11 వ వార్డు లో ఏప్రిల్ నెల లో సరఫరా చేసిన కోటా బియ్యం కడిగితేనే నూక మాదిరి తయారు అవుతుందని అక్కడి స్థానికులు ఆరోపించారు. ఆ వార్డు కు చెందిన చంద్రు సత్యనారాయణ ఆ బియ్యాన్ని కడిగి మీడియా కు చూపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన బియ్యం ఇచ్చేవారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఈ సారి కొత్త బియ్యం సరఫరా చేశారని నాణ్యత లేని బియ్యం పేదలకు సరఫరా చేశారని మండి పడుతున్నారు. బియ్యం సరఫరా వాహనం వద్దే అమ్ముకునే వారికి డబ్బులు వచ్చేస్తున్నాయని, పేదలు మధ్యతరగతి ప్రజలకు ఇదే అన్నం అని అవేదన వ్యక్తం చేశారు. బియ్యం నీటి లో కడిగిన వెంటనే నూక మాదిరి గా అవుతుంది. బియ్యం ముద్దగా ఉడుకుతుంది. దీంతో తినే అవకాశం లేకుండా పోతుందని చెబుతున్నారు. నాణ్యత పరిశించాల్సిన అధికారులు తీరు ను ప్రశ్నిస్తున్నారు. పేదల బియన్ని యదేచ్ఛగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న పట్టించుకోవడం లేదని విమర్శలు వున్నాయి. దీనిపై పౌర సరఫరాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే నెల లో అయినా నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ఏసీబీ వలలో ఇరిగేషన్ ఏఈ

సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయం ముందు గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ రవి కిషోర్, అవినీతి నిరోధక శాఖకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. లక్షరూపాయలు స్వాధీనం చేసుకుని ఏఈ రవి కిశోర్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. పటాన్చెరు ఇరిగేషన్ డి ఈ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఏడి, డిఈ లను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# సమాజాన్ని పురోగమింపచేసేది ధర్మమే

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





గోనెగండ్ల, ఏప్రిల్ 4 (శ్రీచక్ర): సమాజంలో ఐకమత్యంతోపాటు అనురాగాన్ని, ఆత్మీయతలను పాదుకొల్పేది ఆధ్యాత్మికత మాత్రమేనని, అటువంటి ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, అల్వాల గ్రామంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ధర్మ ప్రచారకులు డమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డిగారి వెంకట్రామిరెడ్డి, తిమ్మాపురం మురహర రెడ్డి, యు. సోమన్న, టైలర్ సోమన్న, కర్రెన్న, సి. నారాయణ, బోయ వెంకటేశ్వర్లు, కె. నారాయణరెడ్డి, జగదీష్, బి.జయరాముడు, బి.సోమిరెడ్డి, కౌలుట్ల, తులసి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయాలలో మహిళలకు ఉపయోగపడే శక్తి యాప్ పట్ల విస్తృతంగా అవగాహన చేయండి

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఏప్రిల్ 4 (శ్రీచక్ర): మహిళలు/అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిన శక్తి యాప్ పట్ల జిల్లాలో విస్తృతంగా అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లాలోని పోలీసు అధికారులు, శక్తి టీమ్స్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ మహిళ తమ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందేలా చైతన్యం చేయాలన్నారు. శక్తి యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో గృహిణిలు, ఉద్యోగినులు, విద్యార్థినిలు, ఇలా వివిధ వర్గాల మహిళలు/అమ్మాయిలు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లాలో 5 శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేశారు. కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో మహిళలు , చిన్నారులపై జరుగుతున్న నేరాలను నియంత్రించడం కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆయా పాఠశాలలు , కళాశాలలు , షాపింగ్ మాల్స్ , సమావేశాలు, వీడియోలతో విద్యార్దులకు అవగాహన చేశారు. మహిళలకు శక్తి టీమ్ ద్వారా యాప్ ఉపయోగాలు, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, ఫోక్సో ,సామాజిక మాధ్యమాల వినియోగం, అత్యవసర సేవలు – హెల్ప్ లైన్ నెంబర్లు మరియు ఇతర మహిళా సంబంధిత నేరాలపై విద్యార్థినలకు, మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. డయల్ 112 / 1098/ 181, సైబర్ మోసాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు.

# వ్యర్థాలను మురుగు కాలువలు వెయ్యొద్దు

## మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం

## ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు





కర్నూలు, ఏప్రిల్ 4(శ్రీచక్ర): నగర ప్రజలు తమ గృహాల్లో, వాణిజ్య సముదాయాల్లో వెలువడే వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు కోరారు. శుక్రవారం ఆయన మునగాలపాడు, గాంధీనగర్, బంగారుపేట, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మురుగు కాలువల్లో వ్యర్థాలు వేయడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని, అది మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్, మెడికల్, గాజు, మొబైల్ స్క్రీన్ గార్డులు వంటి వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయడం వల్ల అవి కింది భాగంలో పేరుకుపోయి, దోమలు, ఇతర క్రిములు పెరిగి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా మురుగు నీరు ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని, వర్షాలు పడినప్పుడు మురుగునీరు ఇళ్లలోకి చేరుతాయని, ఆ దుర్వాసనతో పరిసరాల ప్రజలు అనారోగ్యం పాలవుతారన్నారు. వైద్య సంబంధిత సిరంజీ, గాజు మందుల సీసాలు, గాజు ముక్కలు, ఇతర వైద్య పరికరాల వ్యర్థాలను తొలగించే క్రమంలో పారిశుద్ధ్య కార్మికుల చేతులకు అవి గుచ్చుకొని హెపటైటిస్-ఏ వ్యాధి సోకుతుందని, ప్లాస్టిక్, మొబైల్ స్క్రీన్ గార్డ్, ఎలక్ట్రిక్ వంటి వ్యర్థాలు పర్యావరణానికి హానికరం అని, అవి జంతువుల ఆరోగ్యానికి సైతం ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. కావున నగర ప్రజలు విజ్ఞతతో నగపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో వెయ్యొద్దని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ ఖాసిం పారిశుద్ధ్య తనిఖీదారులు వలి, జిలానీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం :జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న





మంత్రాలయం, ఏప్రిల్ 4(శ్రీచక్ర) :విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు ఎంతో అవసరమని మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి లక్ష్మన్న అన్నారు. శుక్రవారం మంత్రాలయం నియోజవర్గం, కౌతాళం మండలం, బదిని హాల్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు.అలాగే టిడిపి సీనియర్ నాయకులు బదినే హాల్ గ్రామ టిడిపి నాయకులు నరసింహులు, జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షులు ఈ రెడ్డి, బిజెపి నాయకులు రమేష్ , స్కూల్ చైర్మన్ షేక్షావలి, ఎరుకలు ఈరన్న, షబ్బీర్, స్కూల్ టీచర్స్ శేషాద్రి , పి ఈ టి సార్ నరసింహ రాజు హాజరయ్యారు. జనసేన పార్టీ మండల నాయకులు, సభాధ్యక్షులు ఎస్ చిన్న ఆధ్వర్యంలో ముందుగా లక్ష్మణను శాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించి ఘన సన్మానం చేశారు. బి లక్ష్మన్న మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు గేమ్స్ ఆడడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు. మీలో ఎంతోమంది విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించి స్టేట్ ప్లేయర్స్ గా జాతీయ ప్లేయర్స్ గా పాల్గొని బదినే హాల్ గ్రామానికి ఎంతో మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తలారి సోమన్న కొడుకు మారెప్పకు రూ. 2500 లు బహుమతిగా అందజేశారు. నరసింహులు,స్కూల్ టీచర్స్, ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి వాల్బాల్ క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. క్రీడల్లో పాల్గొనే రెండు టీములను బి లక్ష్మన్న పరిచయం చేసుకుని టాస్ ఎగరేసి క్రీడలను ప్రారంభించారు. ఈర్ష్య, అసూయ ద్వేషాలకు,తావు లేకుండా గెలుపు ఓటములను స్పోర్టివ్ గా తీసుకోవాలని జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మణ తెలిపారు. కార్యక్రమంలో తోవి గ్రామం జనసేన నాయకులు తిక్కయ్య, ఈరన్న, రమేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలు మరియు మహిళా జైల్లను తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూల్ లీగల్, ఏప్రిల్ 4 ( శ్రీ చక్ర): కర్నూలు జిల్లా కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారాలను జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి తనిఖీ చేశారు. న్యాయమూర్తి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని అన్నారు. ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధీలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని అన్నారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధీలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధీలకు అందించే ఆహారాన్ని వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధీలను కోర్ట్ వాయిదాలకు ఖచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు. కొందరు ఖైదిలు బెయిల్ మంజురైనా జామిను దారులు లేక జైలులో ఉన్నామని జడ్జి గారికి తెలుపగ వారి కేసులను విచారించి బెయిల్ మంజురుకొరకు తగిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం, ఖైదీలు పాల్గొన్నారు.


# విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి..

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు..

నందికొట్కూరు:04,(శ్రీచక్ర): విద్యుత్తు సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని.డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో నందికొట్కూరు విద్యుత్ అధికారి ఏ డి ఏ గారికి. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకులు.పిక్కిలి వెంకటేశ్వర్లుమాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో 32 వేల కోట్లు విద్యుత్ చార్జీలు పెంచితే నేడు కూటమి ప్రభుత్వం 10 నెలల కాలం లో వేల కోట్ల రూపాయలు ప్రజల పైన భారం మోపు తుందని ,గతంలో వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుంటే వ్యతిరేకించిన కూటమి నేతలు లోకేష్ గారు స్మార్ట్ మీటర్లని పగలగొట్టండి అని. విద్యుత్తు సార్ చార్జిల.పైన బాదుడే బాదుడు అని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేయమని పిలుపునిచ్చిన నాయకులు నేడు అదే ఒప్పందాలను కొనసాగిస్తూ రైతు బోరు. బావులకు.స్మార్ట్ మీటర్లు బిగించడం,గృహ వినియోగదారులు 200 యూనిట్లు పైబడిన వారికి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వారు ఆరోపించారు.ఒక స్మార్ట్ మీటర్ బిగించడానికి పదివేల రూపాయల ఖర్చు అవుతుందని ఆ పదివేల రూపాయల కూడా ప్రజల విద్యుత్ చార్జీల్లో కలిపి నెల నెల వసూలు చేస్తున్నారని.గత నెలలో మార్చి లో కరెంట్ బిల్లు.600 రూపాయలు వస్తే. ఏప్రిల్ లో.800 వందలరూపాయలు1000వేయిరూపాయలువచ్చిన కరెంట్ బిల్లు 1300. రూపాయలు ఇంటికి బిల్లు వచ్చిందనిఈ రకంగ ప్రజలపైన విద్యుత్తు బారలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# 'ట్రేడ్ లైసెన్స్' ఫేక్ కాల్స్ నమ్మొద్దు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఏప్రిల్ 4 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించాలని కొందరు అజ్ఞాత వ్యక్తులు వాణిజ్య దుకాణదారులకు కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి నుండి వాణిజ్య దుకాణదారులు జాగ్రత్తగా ఉండాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో వాణిజ్య దుకాణదారులు తమకు సుపరిచితుమైన శానిటేషన్ ఇంస్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీ, మేస్త్రిల ద్వారా మాత్రమే ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించి, రశీదు పొందాలని సూచించారు. +916304326727 ఈ నెంబర్ లేదా ఇతర ఏ నెంబర్తోనైనా అజ్ఞాత వ్యక్తులు కాల్ చేసి, తాము మున్సిపల్ అధికారులమని చెబితే దానిని నమ్మొద్దని, తొందరపడి ఫోన్పే, గూగుల్ పే వంటి లావాదేవీలు సైతం చేయోద్దని పేర్కొన్నారు. ఏదైన అటువంటి కాల్స్ వస్తే నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్ధారించుకోవాలని కమిషనర్ దుకాణదారులను కోరారు.

# ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ను కలిసిన.. టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, ఏప్రిల్ 4(శ్రీచక్ర) : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అయినా సందర్భంగా బీద రవిచంద్రను, మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చించినట్లు తెలిసింది.

# బాయ్స్ ఆబ్జర్వేషన్ హోమ్ను సందర్శించిన న్యాయమూర్తి





కర్నూల్ లీగల్, ఏప్రిల్ 4 ( శ్రీ చక్ర): నగరంలోని బాయ్స్ ఆబ్జర్వేషన్ హోమ్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం సందర్శించారు. ఆబ్జర్వేషన్ హోమ్ కు సంబందించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యువెనైల్ మేజిస్ట్రేట్ అపర్ణ, మెంబర్స్ మాధవి, సునీత, న్యాయవాది లక్ష్మి నారాయణ, అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నాటుసారా దుష్ప్రభావాలు మీద అవగాహన..

నందికొట్కూరు:04(శ్రీచక్ర), : కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమీషనర్ అర్. హనుమంతరావు, నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ గారి ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణంలోని నీలిషికారి కాలనీలో నాటుసారా దాని ప్రభావం మీద కాలనీ వాసులకు అవగాహన కల్పించడం జరిగింది.ఎక్సైజ్ చట్టము, ప్రొహిబిషన్ చట్టము, పిడి చట్టము ఇలా వివిధ చట్టాల మీద వారికి అవగాహన కల్పించారు, నాటుసారా సేవించడం వలన కలిగే దుష్ప్రభావాలు మీద అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నందికొట్కూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జగ్రూళ్ల, సిబ్బంది, శివన్న,సుధీర్ కుమార్, సంధ్యా రాణి, రమిజాబీ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కాజులూరులో కార్పొరేషన్ లోన్లకు ఇంటర్వ్యూలు



కాజులూరు , ఏప్రిల్ 4( శ్రీచక్ర)వివిద కార్పొరేషన్ లోన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నవారుకి ఇంటర్వ్యూలు కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాంగణంలో శనివారం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జె. రాంబాబు తెలిపారు. ఉదయం 9 గంటలకు కాపు కార్పోరేషన్, 11 గంటలకు బీసీ, ఏ బి సి కార్పొరేషన్ , లోన్లుకు దరఖాస్తు చేసుకున్నవారుకి ఇంటర్వ్యూలు చేయనున్నట్లు తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి తోపాటు ఆయా బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో నిర్వహించ బడతాయనితెలిపారు.సంబదిత కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసిన వారందరూ అవసరమైన సంబంధిత పత్రాలతో హాజరు కావాలని ఎంపీడీవో రాంబాబు తెలిపారు.

## 12 రోజులు మృత్యువు తో పోరాడి మృతి చెందడం తో గ్రామం లో విషాద ఛాయలు





జీలుగుమిల్లి ఏప్రియల్ 04 (శ్రీ చక్ర )రాజమండ్రి బొల్లినేని కిమ్స్ ఆసుపత్రిలో గత 12 రోజులుగా మృత్యువు తో పోరాడుతూ జూనియర్ ఫార్మాసిస్ట్ నల్లపు.అంజలి (23) మృతి చెందింది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రౌతుగూడెం గ్రామానికి చెందిన నల్లపు అంజలి రాజమండ్రి వికాస్ కాలేజ్ లో ఫార్మా - డి చదువుతూ గత నాలుగు నెలల క్రితం బొల్లినేని కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న షిప్ కొరకు జూనియర్ ఫార్మాసిస్ట్ గా జాయిన్ అయింది. అయితే అదే ఆసుపత్రి లో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న దీపక్ తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో అమ్మాయిని వేధించడం మొదలు పెట్టాడు.అతని వేధింపులు తాళలేక గత నెల 23 న ఐ వి ఇంజెక్షన్ చేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.గమనించిన ఆమె మిత్రులు ఆసుపత్రి యాజమాన్యం దృష్టి కి తీసుకెళ్లగా అప్పటికే పరిస్థితి విషమించడం తో ఐ సి యు లో పెట్టి చికిత్స అందించారు.ఇరవై మూడు రోజుల పాటు మృత్యువు తో పోరాడి శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మృతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి పంచనామా చేసి అనంతరం పోలీసుల నడుమ జీలుగుమిల్లి మండలం లోని రౌతుగూడెం గ్రామంలో గ్రామస్తులు బంధువులు కలిసి ర్యాలీ గా తరలించారు. అంజలి మృతి చెందటం తో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడ శోక సంద్రంలో మునిగిపోయారు. మృతదేహం తో ప్రజా సంఘాల నాయకులు ఐద్వా నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,వేధించిన దీపక్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు. పోలీసులు ఆందోళన కారులతో మాట్లాడి శాంతింప చేశారు.మృతదేహానికి పలు పార్టీలకు చెందిన నాయకులు,ఐద్వా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలిపారు..

# కార్పొరేషన్ లోన్ల కోసం"పడి" గా"కా"పులు- అయినా నిరాశే!

**వేలల్లో దరఖాస్తులు - వందలోపే యూనిట్లు నిట్టూరుస్తున్న దరఖాస్తుదారులు. ఇంతోటిదానికి ఇంటర్వ్యూలు ఎందుకు? ప్రభుత్వ విదానాన్ని తప్పపడుతోన్న ప్రజలు**







రామచంద్రపురం, ఏప్రిల్ 4( శ్రీచక్ర)వివిధ కార్పొరేషన్ లోన్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారు ఇంటర్వ్యూలుకు వచ్చి "పడి "గాపులు పడిన పలువురు కాపు సామాజిక వర్గం తోపాటు ఇతర సామాజిక వర్గాలవారికి ఫలితందక్కదన్న నిర్ణయంతో నిరాశకు గురయ్యారై వెనుదిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో పలు కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి కృత్తివెంటి పేర్రాజు పంతులు కళాశాలలో పలు బ్యాంకుల అధికారులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీంతో అక్కడ జరుగుతున్న పరిణామాలకు దరఖాస్తుదారులకు నిరాశేఏర్పడింది. రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1069 మంది దరఖాస్తులు చేసుకోగా 623 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్బిఐ బ్యాంకు ద్వారా 214 మంది యూనియన్ బ్యాంకు ద్వారా 144 మంది బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా 174 మంది కెనరా బ్యాంకు ద్వారా 91 మందిని ఆయా బ్యాంకుల సిబ్బంది ఇంటర్వ్యూ నిర్వహించారు. అయితే ఎన్ని బ్యాంకులు ఎంతమందిని ఇంటర్వ్యూ నిర్వహించినా కేవలం ఇక్కడ 84 మందికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రభుత్వం యూనిట్లు మంజూరు చేసింది. వీటిలో 77 ఇన్విజువాలిటీ లోన్స్ కాగా నాలుగు గ్రూపులోన్లు,మరో మూడు జనరిక్ మెడికల్ షాపులకు అనుమతించేందుకు వీలుగా ఈలోన్లుకు వెలుసుబాటు కల్పించారు. ఇక్కడ వరకు ఒక ఎత్తైతే కార్పోరేషన్ రుణాలకోసం ఆశావాహులు తిరునాళ్లకు తరలివచ్చినట్లుగా తండోపతండాలుగా వచ్చారు. కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు ఇవ్వడంతో ఎనకా ముందు ఆలోచించకుండా అదే తడవుగా వేలాది మంది మంది దరఖాస్తు చేసుకున్నారు. తీరా ప్రభుత్వం కేవలం 84 మందికి మాత్రమే రుణాలు ఇవ్వడానికి సిద్ధమైంది. దీనిలో కాపు కార్పొరేషన్ నుంచి 23 మందికి, బీసీ కార్పొరేషన్ నుంచి 31,నాలుగు గ్రూప్ లోన్ల తోపాటు జనరిక్ మెడికల్ షాపులు , ఈడబ్ల్యూఎస్ క్యాటగిరి చెందిన వారికి ఒక్కొక్కరికి చొప్పున లోన్ల మంజూరు కు ఉత్తరంలో పేర్కొంది మొత్తం వెరసి 84 మందికి మాత్రమే ఇక్కడ లోన్లు ఇచ్చేందుకు వెలుసుబాటు కల్పించింది. దీంతో ఇక్కడికి తరలి వచ్చిన వారికి విషయతెలిసి ఇంతోటి దానికి ఇంత ఆర్భాటంగా ఇంటర్వ్యూలు దేనికని ప్రశ్నిస్తున్నారు. లోన్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రజలు ప్రభుత్వ విధానాన్ని తప్పుపడుతూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం కంటి తుడుపు చర్యగానే ప్రజలు భావిస్తూ నిట్టూర్తున్నారు. కాగా దరఖాస్తులు దారులు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయుడు, మేనేజర్ మూర్తి ,పలు బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# సుప్రీం చీవాట్లతో నష్టనివారణా చర్యల్లో సర్కార్

హైదరాబాద్, ఏప్రిల్ 4, (శ్రీ చక్ర )కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే... మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఉదయం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పాట్‌కు వెళ్లి ఏం జరుగుతుందో తెలుసుకొని మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. మధ్యాహ్నం 3.30కల్లా పూర్తి వివరాలు అందజేయాలని సూచించింది. ఈ నివేదిక అందిన వెంటనే విచారణ ప్రారంభించింది సుప్రీంకోర్టు. ఇందులో సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చింది కోర్టు. అభ్యంతరాలు ఉన్నప్పుడు అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ ప్రశ్నలపై అఫిడవిట్ దాఖలు చేయాలని విచారణను 16కు వాయిదా వేసింది. ఇది చాలా సీరియస్ అంశంగా చెప్పిన సుప్రీంకోర్టు వచ్చే వాయిదా వరకు పనులు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా విచారణ సాగింది. ఇప్పటికే పనులు నిలిపివేయాలని ఆదేశించిన కోర్టుదాన్ని పొడిగించింది. విచారణ ఏడుకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.విద్యార్థుల సంబరాలుకంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టులో వచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులంతా సంబరాలు చేసుకున్నారు. న్యాయస్థానాల కామెంట్స్‌తోనైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై బీఆర్ఎస్ కూడా హర్షం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డి దూకుడుకు కళ్లెం పడిందని కేటీఆర్, హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. ఇది విద్యార్థుల విజయంగా అభివర్ణించారు. ఈ ఉద్యానికి మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారుఏఐ అడవులపై సోషల్ మీడియాలో సెటైర్లుఅది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమి అని.. దానిని రియల్ ఎస్టేట్ సంస్థలకు అమ్మేస్తారా అని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తుంటే.. లేదు లేదు ఆ భూములు చదును చేసి అభివృద్ధి చేసి.. 50 వేల కోట్ల ఆదాయం వచ్చేలాగా చేస్తామని అధికార కాంగ్రెస్ చెబుతోంది. ఇప్పటికే ఈ వివాదం న్యాయస్థానాల దాకా వెళ్ళింది. గౌరవ తెలంగాణ హైకోర్టు ఇప్పటికే ఈ వివాదంపై తీర్పును రిజర్వ్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. హైకోర్టు రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో పడగొట్టిన చెట్లను పరిశీలించాలని.. తమకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఇక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ప్రాంతంలో భూమి చదును చేసే పనులు ఆగిపోయాయి. ఈ భూములకు సంబంధించి భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ 400 ఎకరాల భూములను ఎవరు కొనుగోలు చేసినా.. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల నెటిజన్లు సోషల్ మీడియాలో విచిత్రమైన ప్రచారానికి దిగారు.కంచ గచ్చిబౌలి భూముల విషయంలో నానా యాగీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులకు కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో కౌంటర్ ఇస్తున్నారు. హైటెక్ సిటీ ప్రాంతంలో డైనోసార్లు, ఏనుగులు, జింకలు, సింహాలు ఉన్నట్టు.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నాటిన మొక్కలు అవి అడవిగా మారినట్టు.. అందువల్లే హైటెక్ సిటీ ప్రాంతంలో అరుదైన జంతువులు జీవిస్తున్నట్టు.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఓ ఫోటోను రూపొందించారు. "కెసిఆర్ హయాంలో హైటెక్ సిటీలో అడవి ఏర్పడింది. ఆ అడవిలోనే జంతువులు మొత్తం జీవిస్తున్నాయి. 10 సంవత్సరాల కాలంలో విపరీతంగా మొక్కలు నాటారు కాబట్టి హైటెక్ సిటీ ప్రాంతం మొత్తం అడవిగా మారిపోయిందని" కాంగ్రెస్ నాయకులు సెటైర్లు వేస్తున్నారు. వాస్తవానికి సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చాలా యాక్టివ్ గా ఉంటారు. కానీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు కూడా బలం పెంచుకున్నారు. సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నాయకులకు దీటుగా బదులిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులకు ఈ విధంగా కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఆకస్మాత్తుగా ఇలాంటి ఆర్టిఫిషియల్ యుద్ధానికి దిగడంతో ఒక్కసారిగా భారత రాష్ట్ర సమితి నాయకులు డిఫెన్స్ లో పడ్డారు.

# కరీంనగర్ మాస్టర్ ప్లాన్ రెడీ

కరీంనగర్, ఏప్రిల్ 4, ( (శ్రీ చక్ర ))కరీంనగర్ పట్టణంతో పాటు పరిసరాల్లో ఉన్న 62 గ్రామాల పరిధిలో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) రూపొందించిన మాస్టర్ ప్లాన్-2041ను అధికారులు సిద్ధం చేశారు.అమృత్ స్కీమ్ గైడ్లెన్స్, అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్స్ ఫార్ములేషన్ ఆండ్ ఇంప్లిమెంటేషన్(యూడీపీఎఫ్) మార్గదర్శ కాలను అనుసరించి ఈ మాస్టర్ ప్లాన్ ను అభివృద్ధి చేశారు. ఇందుకు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా మొదలుపెట్టారు. మాస్టర్ పై ఏమైనా అభ్యంతరాలుంటే 90 రోజుల్లో తెలియజేయవచ్చని ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లో సుడా చైర్మ న్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడించారు. దీనిపై స్థానికంగా పలువురు తమ అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారుప్రస్తుతం అమలులో ఉన్న సుడా మాస్టర్ ప్లాన్-2019ను అప్పటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్ ప్రకారం కొత్త సరిహద్దులు నిర్ణయించారు. దీని ప్రకారం సుడా పరిధి తూర్పున తాహెర్ కొండాపూర్, ఈశాన్య మూల నుంచి మొదలై చెర్లభూత్కూర్, ముగ్దుంపూర్ చేగుర్తి. లింగాపూర్, అన్నారం, ఈదులగట్టెపల్లి గ్రామ సరిహద్దుల వెంబడి చెంజర్ల సరిహద్దు వరకు ఉంటుంది.పడమర వైపు గునుకుల కొండాపూర్ సరిహద్దు నైరుతి మూల నుంచి మొదలై ఉత్తరం దిక్కువెళ్తూ జంగపల్లి, మాదాపూర్, కాశీంపేట, పారువెల్ల, కాజీపూర్, ఒద్యారం. నాగులమాల్యాల, వెలిచాల, వెదిర, కిష్టాపూర్ సరిహద్దు వెంబడి వాయువ్య మూల వరకు మాస్టర్ బౌండరీగా నిర్ధారించారు.దక్షిణాన చెంజర్ల సరిహద్దు ఆగ్నేయ మూల నుంచి మొదలై పడమర వైపునకు వెళ్తూ మన్నెంపల్లి, నుస్తులాపూర్, కొత్తప ల్లి (పీఎన్), రేణికుంట, గునుకుల కొండాపూర్, సరిహద్దు నైరుతి మూల వరకు హద్దులుగా నిర్ణ యించారు. ఉత్తరాన కిష్టాపూర్ సరిహద్దు, దేశారాజ్ పల్లి, కోనేరుపల్లి, రుక్మాపూర్, కొలిమికుంట చాకుంట, చామనపల్లి తాహేర్ కొండాపూర్ ఈశాన్యం మూల వరకు సరిహద్దుగా ఉంది.వాణిజ్యం, మిశ్రమ, పరిశ్రమల జోన్లు కరీంనగర్లోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న ప్రాంతాన్ని వాణిజ్య అవసరాలకే వినియోగిస్తున్నప్పటికీ అవి రెసిడెన్షియల్ జోన్ పరిధిలో ఉన్నాయి.అందుకే నగరంలోని ప్రధాన రహదారులను వాణిజ్య జోన్ల పరిధిలోకి తీసుకొచ్చారు. నివాసప్రాం తాలు, వాణిజ్య కేంద్రాలు కలిసి ఉన్న ఏరియాలను మిశ్రమజోన్లుగా ప్రతిపాదించారు. కరీంనగర్ భవిష్యత్ ఆర్థిక అభివృద్ధి కోసం స్పెషల్ ఇండ స్ట్రియల్ జోన్లను మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాదించారు. 2.289 హెక్టార్లలో ఇండస్ట్రియల్ జోన్ గా నిర్ధారించారు. ఈ జోన్ పరిధిలోకి ఆసిఫ్ నగర్, ఒద్యారం, నాగులమల్యాల (కొంతభాగం), చెంజర్ల(కొంత భాగం), ఎలగందల్(కొంత భాగం), బద్దిపల్లి(కొంత భాగం) రానున్నాయి.కరీంనగర్ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించామని సుడా చైర్మెన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. సుమారు 30ఏళ్ల క్రితం నాటి మాస్టర్ ప్లాన్ అమలవుతోందని నగరం చాలా విస్తరించిన నేపద్యంలో రాబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు.నగరం ఇంకా చాలా విస్తరించే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో పాత సుడా పరిధి యూనిట్ గా కొత్త మాస్టర్ ప్లాన్ సిద్ధమయ్యిందని చెప్పారు. దీంతో ఒక ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి జరుగుతుందని, ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ జోన్, రెసిడెన్షియల్ జోన్, సెమి కమర్షియల్, సెమి రెసిన్షియల్ గా గుర్తించి వాటిని మాస్టర్ ప్లాన్లో పొందుపరిచామని తెలిపారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, వరంగల్ తరహాలో కరీంనగర్ కు రింగు రోడ్డును ప్రతిపాదించారు. ఇది సుమారు 20 గ్రామాల సరిహద్దుల మీదుగా పోనుంది. రాజీవ్ రహదారిని కలుపుతూ ఓఆర్ఆర్ లో ఒక భాగం గనుకుల కొండాపూర్, జంగపల్లి, మాదాపూర్, ప్రధాన రహదారిని కలుస్తుంది.కొత్తపల్లి పట్టణం దాటిన తర్వాత కరీంనగర్- జగిత్యాల రహదారి నుంచి కొక్కెరకుంట, జూబ్లీనగర్, ఎలబోతారం, ఇరుకుల్ల, దుర్శేడు, బొమ్మకల్ గ్రామ శివారు నుంచి మానేరు నది మీదుగా మానకొండూరు, ముంజంపల్లి పోరండ్ల, నుస్తులాపూర్ వద్ద రాజీవ్ రహదారితో కలుస్తుం ది. హైదరాబాద్ ను కలిపే కొత్తపల్లి- మనో హరాబాద్ రైల్వేలైన్ పూర్తయితే నగరం కనెక్టివిటీ మరింత విస్తారంగా మారుతుంది.

## ఎర్రబంగారానికి మంచి రోజులు



ఖమ్మం, ఏప్రిల్ 4 (శ్రీ చక్ర ), మిర్చి పంటకు సరియైన మద్దతు ధర లేక రైతులు నష్టాల పాలవుతున్నారు. సాగు సమయంలో చీడపీడలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను కాపాడుకొని ఆశించిన దిగుబడులు సాధించినప్పటికీ పంట విక్రయించే సమయంలో ధర లేక దివాలు తీస్తున్నారు. అయితే, ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న మిర్చీ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్ లో కదలికల వల్ల మిర్చి యార్డులో ధరలు కొంతమేర పుంజుకుంటున్నాయి. మిర్చి రకాన్ని బట్టి క్వింటాల్ కు సగటున రూ.300 నుంచి రూ.500 వరకు ధరలు అదనంగా చెల్లించి వ్యాపారులు కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో రైతులకు కాస్త ఊరట లభించినట్లవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ మార్కెట్లతోపాటు ఏపీలోని గుంటూరు నుంచి విదేశాలకు మిర్చి ఎగుమతులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. దీంతో మిర్చీకి డిమాండ్ కొనసాగోంది.మిర్చి ధరలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైంది.. మన రైతులు పండించిన మిర్చి రకాలు చైనా, మలేషియా, థాయిలాండ్, వియాత్నాం, ఇండోనేషియా దేశాలకు ఎగుమతులు క్రమంగా పెరుగుతున న్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం తేజా రకం మిర్చి ఖమ్మం మార్కెట్ కు రోజువారీగా 19వేల నుంచి 20వేల క్వింటాళ్ల వరకు వస్తోంది. 12వేల వరకు పలికి ధరలు.. ప్రస్తుతం రూ.13వేల నుంచి రూ.13500 వరకు పలుకుతోంది.

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు



రాజమండ్రి ఏప్రిల్ 4, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి. కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పేపాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫూటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల–పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్‌లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యా యి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్‌లైడ్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్‌కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్‌పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్‌కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్‌పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్నరెయిలింగ్‌వద్ద కూర్చో బెట్టారు. ఆ తర్వాతపాస్టర్‌ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు. బుల్లెట్‌ను ఆటోడ్రైవర్లు తోసుకుంటూ రింగ్ వద్ద ఉన్న ట్రాఫిక్ బూత్ దగ్గరకు తీసుకోవచ్చి.. ముఖం కడుక్కోవడానికి ఆయనకు ట్రాఫిక్ ఎస్ఐ నీళు ఇవ్వగా.. ఆ తర్వాత బూత్ ఎదురుగా ఉన్న గడ్డిలో రాత్రి 8.20 గంటల వరకుపాస్టర్‌నిద్రపోయాడు. ఆ తర్వాత మద్యం మత్తులో వాహనం నడపడం నేరమని ఎస్ఐ కౌన్సెలింగ్ ఇవ్వగా.. తర్వాత ఇన్నోటెల్ హోటల్ పక్కన ఉన్న టీస్టాల్ వద్దకు తీసుకెళ్లి టీ తాగించారు. టీ తాగిన తర్వాత ప్రవీణ్ బుల్లెట్‌పై ఏలూరు వైపు బయల్దేరివెళ్ళగా..ట్రాఫిక్‌ఎస్ఐ వద్దని వారించినా ఆయన ఆగలేదు. అతను ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి టీ తాగడానికి వెళ్లడం, తిరిగి ట్రాఫిక్ బూత్ వద్దకు వచ్చిన దృశ్యాలు ఇన్నోటెల్ హోటల్ సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత టోల్‌గేట్లు దాటుకుని ఏలూరు చేరుకున్నాక అక్కడ టానిక్ వైన్స్‌లో మద్యం కొని, రూ.350 ఫోన్‌పే చేసినట్టు గుర్తించారు. అక్కడి వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ప్రయాణానికి పక్కా ఏర్పాట్లతోనే అతను బయల్దేరాడు. తలకు జావా కంపెనీ హెల్మెట్, కాళ్లకు తెలుపు రంగు బూట్లు, బుల్లెట్‌కు వెనుక ఒక బ్యాగ్ పెట్టుకుని బయల్దేరాడు. విజయవాడ వచ్చే వరకు చాలా చోట్ల ఆగినా సరే హెల్మెట్ తీయలేదు. రామవరప్పాడు రింగ్ సమీపంలో పడిన సమయంలో.. అతను ఎవరు అనేది ట్రాఫిక్ పోలీసులకు తెలియదు.


## సొంత టీమ్ ఏర్పాటు చేసే పనిలో లోకేష్

గుంటూరు, ఏప్రిల్ 4, టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు త్వరలో 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన వయసు?80 ఏళ్లకు దగ్గర పడుతాయి. 2029 ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారో లేదో తెలియదు. శరీరం సహకరిస్తే పోటీ చేసే ఛాన్స్ లేకపోలేదు. చంద్రబాబు వయసు దృష్ట్యా?తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నారా లోకేశ్ ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మొత్తం లోకేశ్ చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఇప్పటికే తెరవెనుక పార్టీకి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక? ఆ తర్వాత కేబినెట్ కూర్పులోనూ లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత ఎమ్మెల్సీల ఎన్నిక?నామినేటేడ్ పోస్టుల భర్తీలోనూ లోకేశ్ చెప్పిన వారికి పదవులు వరించినట్లు పార్టీలో చర్చ నడుస్తోంది. అటు ప్రభుత్వంలో?ఇటు పార్టీలో లోకేశ్ చెప్పిందే సాగుతోంది. ప్రస్తుతం పార్టీలో లోకేశ్ కు ఎదురు చెప్పే నేతలే లేరు.2029 ఎన్నికల నాటికి పార్టీలోని పలువురు సీనియర్లకు ఉద్వాసన పలకాలని లోకేశ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం పార్టీలో ఉండి?అనేక పదవులు అనుభవించిన నేతలను పక్కన పెట్టాలని ఓ అంచనా వచ్చినట్లు పార్టీ వర్గాలు కోడై కూస్తున్నాయి.



2029 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వీలయినంత ఎక్కువ మంది యువకులకు టికెట్లు ఇచ్చేందుకు మంత్రి లోకేశ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా నేతలను ఎంపిక చేసుకున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు కొత్త ముఖాలకు చోటు కల్పించి?తన మార్క్ ను చూపించుకున్నారు. 2029 ఎన్నికల నాటికి పూర్తి తన ప్రభావం ఉండేలా?ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నారు మంత్రి లోకేశ్. గత ఎన్నికల్లో అనేక మంది యువతకు టికెట్లు ఇచ్చారు. అందులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీశ్ మాథుర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ ఐటీ సెల్ ఇన్ చార్జ్, అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ పాత్రుడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది నేతలు ఉన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దేవినేని ఉమా లాంటి వారికి?2029లో టికెట్లు ఇచ్చే ఛాన్స్ లేదని సమాచారం. మాజీ మంత్రి యనమలకు?ఆయన కూతురు, అల్లుడి చేసిన ఘనకార్యాలతో చెక్ పెట్టేశారు. దానికి తోడు ఆయన లేఖ రాసి సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. ఇదే సమయంలో వయసు మీద పడిన నేతలతో పాటు వరుసగా పదవులు అనుభవించిన నేతలను లోకేశ్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సీనియర్ నేతలను?వచ్చే ఎన్నికల్లో దూరం పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్టీలో వరుసగా మూడుసార్లు పదవులు అనుభవించిన వారికి?2029 ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నారు. సీనియర్ నేతల అవినీతి, అక్రమాలపై నివేదికను తెప్పించుకున్నారట లోకేశ్. సుదీర్ఘ కాలంగా పాటు పార్టీలో ఉన్న వారి స్థానంలో కొత్త నేతలు, యువకులకు టికెట్లు ఇవ్వాలని నారా లోకేశ్ ఓ అంచనా వచ్చేసినట్లు తెలుస్తోంది.

## పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి



విజయవాడ, ఏప్రిల్ 4, టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకోని కొలికపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసీనేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది. పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యలు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గంలో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు.తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాదర్కు హామీ ఇచ్చారు

## సజ్జలకు ఏమైంది...



నెల్లూరు ఏప్రిల్ 4, వైసీపీ కీలక నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా తెరపైకి రావడంలేదు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల మీటింగ్ లో కూడా సజ్జల లేరు. వైసీపీలో సహజంగా ఇలాంటి మీటింగ్ లను ఏర్పాటు చేసేది, నిర్వహించేది కూడా ఆయనే, కానీ తాడేపల్లిలో జరిగిన ఈ మీటింగ్ కి ఆయన హాజరు కాలేదు. కొన్నాళుగా అస్సలు తాడేపల్లిలో జరిగే సమావేశాల్లో, బయట జగన్ పాల్గొనే కార్యక్రమాల్లో కూడా సజ్జల కనపడ్డం లేదు. అసలు సజ్జల ఎక్కడున్నారు, పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదు..వైసీపీ ఓడిపోయిన తర్వాత సజ్జలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందని ఓ వర్గం విమర్శలు చేసింది. అయితే జగన్ ఈ మాటల్ని పట్టించుకోలేదు సరికదా సజ్జల ప్రయారిటీని ఆయన ఏమాత్రం తగ్గించలేదు. పార్టీ ఓడిపోయిన తర్వాత జరిగిన నిరసనలు, పార్టీ మీటింగ్ లలో కూడా సజ్జల కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయనను వేలెత్తి చూపించేవారు తర్వాతి కాలంలో సైలెంట్ అయ్యారు. ఇక సజ్జల తనయుడు భార్గవ్ రెడ్డికి పార్టీ సోషల్ మీడియా వింగ్ ని పూర్తిగా అప్పగించేయడం కూడా చాలామందికి ఇష్టం లేనట్టుగా ఉంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చూపించి, జగన్ ని భ్రమల్లో పెట్టి వాస్తవాలు తెలియకుండా చేసి పార్టీకి నష్టం జరిగేలా చేశారంటూ సోషల్ మీడియా వింగ్ పై కూడా విమర్శలు వచ్చాయి. కానీ జగన్ పట్టించుకోలేదు. ఆ తర్వాత పోసాని అరెస్ట్, విచారణలో ఆయన చెప్పిన విషయాలు కొన్ని సజ్జలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పార్టీ వీడిన సీనియర్ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా జగన్ చుట్టూ కోటరీ ఉందని చేసిన ఆరోపణలు కూడా వైరల్ గా మారాయి. ఆ తర్వాతే సజ్జల పార్టీ వ్యవహారాలకు కాస్త దూరం జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ తరపున వాయిస్ వినిపించే ఆయన కొన్నాళ్లుగా మీడియా ముందుకు రావడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో కూడా కనపడ్డం లేదు. నిజంగానే జగన్ ఆయన్ను దూరం పెట్టారా లేదా అనేది తేలాల్సి ఉంది.ఒకవేళ తనకు తానే సజ్జల, జగన్ కి దూరంగా ఉన్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. సహజంగా ఒక పార్టీలో ఇలాంటి ఆరోపణలు వస్తే.. కొన్నాళ్లు సదరు వ్యక్తి పార్టీకి దూరంగా ఉన్నట్టు సీన్ క్రియేట్ చేస్తారు. ప్రస్తుతం వైసీపీలో కూడా అదే జరుగుతోందా అనేది తేలాల్సి ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడ జగన్ ని అంటిపెట్టుకుని ఉన్న సజ్జల, 2024 ఓటమి తర్వాత కూడా కొన్నాళ్లు పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నారు. సడన్ గా ఇప్పుడు సైలెంట్ అవ్వడం వెనక ఏదో జరుగుతోందనే అనుమానం ఉంది. పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత ఆయన ఎంట్రీ ఇస్తారేమో తెలియాలి.కీలకమైన నేత కొన్నిరోజులుగా కనపడ్డం లేదు. సోషల్ మీడియాలో ఆయనపై వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం విశేషం. ఉద్దేశపూర్వకంగానే వారు స్పందించడంలేదా, లేక వారికి కూడా సరైన సమాచారం లేదా అనేది తేలాల్సి ఉంది. గతంలో పార్టీ చేపట్టే కార్యకలాపాలు, నిరసనలు, ప్రెస్ మీట్లలో మాట్లాడాల్సిన అంశాలు.. ఇలాంటివన్నీ సజ్జల నుంచే బయటకు వచ్చేవి. కానీ ఇప్పుడాయన లేకపోయినా నేతలు మీడియా ముందుకొస్తున్నారు. మరి ఈ ఆదేశాలు ఇచ్చేది ఎవరు, ఎవరి డైరక్షన్లో ఇవన్నీ జరుగుతున్నాయి. నేరుగా జగన్ నేతలతో మాట్లాడే అవకాశం లేదు. కార్యక్రమాల గురించి కబురందించడానికి, వాటిని సమన్వయ పరచడానికి కీలక నేత ఒకరు ఉండాలి. సజ్జల లేనప్పుడు ఆ పని ఎవరు చేస్తున్నారు..? ఇవన్నీ ఎలా జరుగుతున్నాయి..? మరికొన్నిరోజులాగితే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## సెకండ్ క్యాడర్ పైనే దృష్టంతా..

ఏలూరు, ఏప్రిల్ 4, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇప్పుడు అసలు నాయకులకంటే కొసరు నాయకులే కీలకంగా మారినట్లు కనిపిస్తుంది. పెద్ద పెద్ద నేతలు పార్టీ ఓటమి పాలయిన నాటి నుంచి రోడ్డు మీదకు రావడానికి భయపడుతున్నారు. జగన్ హయాంలో మంత్రి పదవులను పొందిన వారు సయితం పార్టీ ఓడిపోయిన తర్వాత మాత్రం అందుబాటులో లేకుండా పోయారు. గత ఎన్నికల్లోనూ టిక్కెట్లు పొందిన వారిలో కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారంతా మౌనంగానే ఉంటున్నారు. సీనియర్ నేతలు అని భావించిన వారు సయితం పార్టీ కోసం ముందుకు రాకపోవడంతో వైసీపీ పని ఇక అయిపోయినట్లేనని అందరూ అనుకుంటున్న సమయం వచ్చేసింది. అయితే ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి నేతలు బలంగా నిలబడి పదవులను సాధించుకోవడంతో తిరిగి ఫ్యాన్ పార్టీ రైజ్ అవుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. దీంతో పాటు తాము మరోసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఈ సారి క్యాడర్ కు పూర్తి బాధ్యతలతో పాటు పదవులను కట్టబెడతానని జగన్ ఇస్తున్న హామీలు వర్క్ అవుట్ అవుతున్నట్లే కనపడుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ క్యాడర్ లో కొంత అసంతృప్తి అయితే నెలకొంది. అధికారంలో ఉన్ననాళ్లు తమను పట్టించుకోకపోవడంతో పాటు ఎమ్మెల్యేలు కూడా పవర్ లో ఉన్నప్పుడు క్యాడర్ ను పూర్తిగా విస్మరించడంతో ఐదేళ్ల పాటు జెండా కూడా పట్టుకోలేదు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాలంటీర్లకే ప్రాధాన్యత ఇచ్చిన జగన్ క్యాడర్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేశారు. పోలింగ్ కేంద్రాలకు తీసుకు వచ్చి పార్టీకి అనుకూలంగా ఓటు వేయించడంలో కీలక పాత్ర పోషించే క్యాడర్ తో జనానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అందుకే గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ నిలబడలేదు. ఓటమి తర్వాత విషయం అర్థం కావడంతో జగన్ నష్ట నివారణ చర్యలుచేపట్టారు. తనకు కార్యకర్తలు ముఖ్యమని చెబుతూ ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వారికి ప్రయారిటీ ఇస్తామని చెబుతూ కొంత వరకూ గాడిలో పెట్టగలిగారు. ప్రస్తుతం నేతలకంటే క్యాడర్ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారుక్యాడర్ బయటకు వస్తుండటంతో నేతలు కూడా ఇక ఇళ్లు వదిలి బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కూడా త్వరలోనే జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం జరిపి వారి ఫీడ్ బ్యాక్ మేరకు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

## తనపై వచ్చిన ట్రోల్‌కి ధీటుగా జవాబిచ్చిన వెంకటేశ్



ఐపిఎల్‌లో 18వ సీజన్‌లో భాగంగా గురువారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ భారీ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ విజయంలో కోల్‌కతా ఆటగాడు వెంకటేశ్ అయ్యర్ కీలక పాత్ర పోషించాడు. 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 60 పరుగులు చేశాడు. అయితే ఈ మ్యాచ్‌కి ముందు వెంకటేశ్ విమర్శలు ఎదురుకున్నాడు. అతను ఆడిన మ్యాచుల్లో కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు.అయితే ఐపిఎల్ మెగా వేలంలో అత్యంత ఎక్కువ ధర పలికిన ఆటగాళ్లలో వెంకటేశ్ మూడు స్థానంలో ఉన్నాడు. అతన్ని కోల్‌కతా రూ.23.75 కోట్లకు అట్టిపెట్టుకుంది. దీంతో ఇంత డబ్బు తీసుకొని చెత్త ప్రదర్శన చేస్తున్నాడు అంటూ వెంకటేశ్‌పై ట్రోల్ పుట్టుకొచ్చాయి. దీంతో సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను తనపై వచ్చిన ట్రోల్స్‌కి ధీటుగా జవాబిచ్చాడు. మ్యాచ్ అనంతరం అతను మాట్లాడుతూ.. తాను అత్యధిక మొత్తం అందుకున్నంత మాత్రానా.. ప్రతీ మ్యాచ్‌లోనూ పరుగులు చేయాలని కాదని పేర్కొన్నాడు. ఐపిఎల్‌లో ఆటగాడు తీసుకుంది. రూ.20 లక్షల, రూ.20 కోట్లా అనేది ముఖ్యం కాదని.. డబ్బు ఆటని నిర్ధేశించదని అన్నాడు. ఐపిఎల్ అంటేనే ఒత్తిడి ఉంటుందని.. జట్టు విజయం కోసం ఏం చేశామనేదే ముఖ్యమని.. ఆ విషయంలో మాత్రం వెనకడుగు వేయను అని స్పష్టం చేశాడు.

## ఎయిర్‌పోర్టులో గంజాయితో పట్టుబడిన స్టార్ క్రికెటర్



భారత్‌లో ఐపీఎల్ 2025 జోరుగా సాగుతున్న తరుణంలో బార్బడోస్ లో ఓ స్టార్ క్రికెటర్ అరెస్ట్ అయినట్లు వార్తలు వచ్చాయి. ఇది అభిమానులను ఆశ్చర్యపరిచింది. కెనడా జట్టు స్టార్ క్రికెటర్, కెప్టెన్ అయిన నికోలస్ కిర్టన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బార్బడోస్ లోని గ్రాంట్లీ ఆడమ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నికోలస్‌ను అరెస్ట్ చేశారని.. అతని వద్ద 9 కిలోల గంజాయి దొరికిందని జమైకా గ్లీనర్ నివేదించింది. మీడియా నివేదిక ప్రకారం నికోలస్ కిర్టన్ 20 పౌండ్ల(సుమారు 9 కిలోలు) గంజాయిని మోసుకెళ్తున్నాడని తెలిసింది. సమాచారం ప్రకారం కెనడాలో 57 గ్రాముల వరకు గంజాయిని కలిగి ఉండడం నేరంగా పరిగణించబడదు. కానీ దానిని బహిరంగంగా తీసుకెళ్లడం అనుమతించబడదు. నికోలస్ కిర్టన్ అనుమతించబడిన పరిమితి కంటే 160రెట్లు ఎక్కువ గంజాయిని తీసుకెళ్తున్నట్లు తేలింది. దాని కారణంగా అతడిని అరెస్ట్ చేశారు.నికోలస్ కిర్టన్ అరెస్ట్ తర్వాత మళ్లీ కెనడియన్ జట్టులో భాగం కాగలడా అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. నికోలస్ కిర్టన్ నార్త్ అమెరికా కప్‌లో ఆడే అవకాశాలు గణనీయంగా తగ్గాయి. ఈ టోర్నమెంట్ ఏప్రిల్ 18 నుంచి ప్రారంభం కానుంది. నార్త్ అమెరికా కప్ లో కెనడా, బహామాస్, బెర్ముడా, అమెరికా, కేమన్ దీవులు ఆడతాయి.నికోలస్ కిర్టన్ బార్బడోస్ లో జన్మించాడు. అతను ఒక ఎడమ చేతి వాటం ఆల్ రౌండర్. బ్యాటింగ్, బౌలింగ్ అద్భుతంగా చేస్తాడు. బార్బడోస్ లో జన్మించిన నికోలస్ అండర్-17, అండర్-19 స్థాయిలో వెస్టిండీస్ జట్టులో భాగంగా ఉన్నాడు. కానీ అతను వెస్టిండీస్ తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడలేకపోయాడు. నికోలస్ కిర్టన్ తల్లి కెనడాకు చెందినది. కాబట్టి అతను కెనడియన్ అంతర్జాతీయ క్రికెట్ జట్టుకు ఆడటానికి అర్హత పొందాడు. ఫిబ్రవరి 2018లో ఒమన్ తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. గత ఏడాది జులైలో అన్ని ఫార్మాట్లల్లో నికోలస్ కిర్టన్ కెనడా కెప్టెన్ గా నియమితుడయ్యాడు. నికోలస్ కిర్టన్ తన అంతర్జాతీయ కెరీర్ లో ఇప్పటి వరకు 21 వన్డేలు ఆడి 514 పరుగులు చేశాడు. 28 టీ20 మ్యాచ్‌ల్లో 627 పరుగులు చేశాడు. వీటిలో అన్ని ఫార్మాట్లలో ఏడు అర్థ సెంచరీలు ఉన్నాయి.

## ధోనీ క్రేజ్ కా బాప్.. భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్



వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్‌లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు.వెస్టిండిస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే.." రుతురాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను."అని క్రిస్ గేల్ వెల్లడించాడు.ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు. ధోనితో ఐపీఎల్ కు విలువ పెరుగుతుందని.. అతడు ఎంతకాలం ఆడాలనుకుంటే అప్పటిదాకా కొనసాగించాలని అన్నాడు. ఐపీఎల్ నుంచి ధోని తప్పుకోవాలని ఎవరూ అనుకోవద్దన్నాడు. గొప్ప వ్యక్తిపై మనం అలా స్పందిస్తే అభిమానులకు తప్పుడు సందేశం వెళ్తుందన్నాడు. తన జట్టును ఛాంపియన్ గా నిలిపిన ధోని ఒక వేళ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే సీఎస్కే కాదు.. టోర్నీకి కూడా ఇబ్బందికరమేనని క్రిస్ గేల్ అన్నాడు. ధోని లాంటి వ్యక్తికి మీరు అలాంటి సందేశం పంపకూడదని.. ఎందుకంటే ధోని ఐపీఎల్‌కు చాలా విలువను తీసుకొచ్చాడని క్రిస్ గేల్ పేర్కొన్నాడు.

## 300 లోడింగ్.. కావ్య పాప జట్టుకు ట్రోలింగ్!

ఐపీఎల్ 2024 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భిన్నంగా కనిపిస్తోంది. ఆ జట్టు బలాన్ని బ్యాటింగ్ ఆర్డర్ ద్వారా అంచనా వేయవచ్చు. ఈ జట్టు ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్టు కూడా. గత సీజన్ లో సన్‌రైజర్స్ ఐపీఎల్ లో ఆర్సీబీపై అత్యధిక స్కోరు 287 పరుగులు చేసింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు 300 మార్కును చేరుకోగలదని అనిపించింది. దీనిని కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా ఊహించాడు. సీజన్ -18 తొలి మ్యాచ్ లో హైదరాబాద్ జట్టు 300 పరుగుల మార్కును చేరుకోగలదనే సందేశాన్ని ఇచ్చింది కానీ తర్వాత కెప్టెన్ పాట్ కమ్మిన్స్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్ఆర్‌హెచ్ 4 మ్యాచ్ లలో ఒక మ్యాచ్ మాత్రమే గెలిచింది. వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఓటమిని చవిచూసింది.సన్ రైజర్స్ హైదరాబాద్ ఆడే ప్రతి మ్యాచ్ కు ముందు అభిమానులు 300 లోడింగ్ అంటూ కామెంట్లు చేసేవారు. అంటే ఫ్యాన్స్ జట్టుపై అంతగా ఆశలు పెంచుకున్నారు. 300 స్కోరు పక్కనపెడితే అందులో సగం కూడా జట్టు చేయలేకపోతంది. కేకేఆర్ చేతిలో ఓటమి తర్వాత కావ్య మారన్ జట్టును ఇప్పుడు సోషల్ మీడియాలో ఎగతాళి చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో పిచ్ బ్యాటింగ్ కు అనుకూలించడంతో అక్కడ భారీ పరుగులు చేస్తున్నారని.. మిగతా స్టేడియాల్లో పిచ్, పరిస్థితులను అంచనా వేయకుండా బ్యాట్ ఊపడమే పనిగా పెట్టుకున్నారని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.300 పరుగులు సాధించాలనే కలలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 120 పరుగులకే ఆలౌట్ అయింది. బలమైన బ్యాటింగ్ కు పేరుగాంచిన హైదరాబాద్ జట్టు ఈ మ్యాచ్ లో చాలా పేలవంగా బ్యాటింగ్ చేసింది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ కూడా జట్టు విజయానికి సాయం చేయలేకపోయారు. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును సోషల్ మీడియాలో ఎగతాళి చేస్తున్నారు. మళ్లీ 300 లోడింగ్ అంటూ కామెంట్లు చేయొద్దని పేర్కొంటున్నారు.కేకేఆర్ బౌలర్ల ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ పూర్తిగా విఫలమైంది. ఈ మ్యాచ్ లో ట్రావిస్ హెడ్ 4 పరుగులు చేసి ఔట్ కాగా.. అభిషేక్ శర్మ 2 పరుగులు, ఇషాన్ కిషన్ 2 పరుగులు, అనికేత్ వర్మ 6 పరుగులు చేసి ఔట్ అయ్యారు. సన్‌రైజర్స్ తరఫున హెన్రిచ్ క్లాసెన్ 33 పరుగులతో అత్యధిక స్కోరు సాధించాడు. కమిందు మెండిస్ 27 పరుగులు చేశాడు.



## చాహల్‌తో డేటింగ్ రూమర్స్.. రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి చెప్పిన ఆర్జే మహ్‌వశ్



టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చాహల్‌తో డేటింగ్ రూమర్స్‌పై మహ్‌వశ్ మౌనం వీడారు. తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ప్రస్తుతం తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని.. సింగిల్‌గానే ఉన్నట్లు వెల్లడించారు.అంతేకాదు తాను క్యాజువల్ డేటింగ్‌ను నమ్మనని మహ్‌వశ్ పేర్కొన్నారు. గతంలో ఓ వ్యక్తితో తనకు నిశ్చితార్థం జరిగిందని.. ఆ బంధం తెగిపోయిందని చెప్పుకొచ్చారు. 'నేను ప్రస్తుతం ఒంటరిగా.. చాలా సంతోషంగా ఉన్నాను. నేటి కాలంలో నాకు పెళ్లి అనే భావన పూర్తిగా అర్థం కాలేదు. నేను పెళ్లి చేసుకోవాల్సి వచ్చినప్పుడు మాత్రమే డేటింగ్‌కి వెళ్తా. అదికూడా క్యాజువల్ డేటింగ్‌కు కాదు. పెళ్లి చేసుకోవాలనుకునే వ్యక్తితో మాత్రమే డేటింగ్ చేస్తా' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహ్‌వశ్ కామెంట్ వైరల్ అవుతోంది.కాగా, రెండు రోజుల క్రితం మహ్‌వశ్ ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో 'హస్బెండ్' వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో మహ్‌వశ్ హిందీలో మాట్లాడుతూ.. 'నా జీవితంలోకి ఏ అబ్బాయి వస్తాడో.. అతనే నా జీవితంలో ఏకైక వ్యక్తి అవుతాడు. అతనే నాకు స్నేహితుడు. అతనే నా ప్రియుడు. అతనే నా భర్త. నా జీవితం అతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నాకు అవసరం లేని వ్యక్తులు వద్దు. ఆ సమయంలో నేను ఇతర అబ్బాయిలతో కూడా మాట్లాడలేను' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ ఆకర్షిస్తోంది. మహ్‌వశ్ షేర్ చేసిన ఈ రీల్ వీడియోని చాహల్ లైక్ చేయడం ఆసక్తికరంగా మారింది.ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్ తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తోంది.

## ఒకే ఓవర్‌లో రెండు చేతులతో బౌలింగ్ చేసిన కమిందు మెండిస్..



కోల్‌కతా: శ్రీలంక ఆల్‌రౌండర్ కమిందు మెండిస్ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడుతున్నాడు. అయితే గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ ఆల్‌రౌండర్ ఓ ఓవర్ వేశాడు. ఆ ఒక్క ఓవర్‌లోనే అతను రెండు చేతులతో బౌలింగ్ చేశాడు. తొలి మూడు బంతులు కుడి చేయితో వేయగా, తర్వాత మూడు బంతుల్ని ఎడమ చేతితో వేశాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో మెండిస్ ఆ స్టంట్ క్రియేట్ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఓ బౌలర్ రెండు చేతులతో ఒకే ఓవర్‌లో బౌలింగ్ చేయడం ఇదే మొదటిసారి.ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో మెండిస్ ఆ విధంగా బౌలింగ్ చేశాడు. ఆ ఒక్క ఓవర్‌లో నాలుగు రన్స్ ఇచ్చి.. కీలకమైన కోల్‌కతా బ్యాటర్ రఘువంశీ వికెట్‌ను తీశాడు. 2016లో జరిగిన అండర్ 19 వరల్డ్ కప్‌లో తొలి సారి మెండిస్ రెండు చేతులతోనూ బౌలింగ్ చేశాడు. ఇక అంతర్జాతీయ స్థాయిలో అతను గత ఏడాది భారత్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ , రిషబ్‌లకు అతను రెండు చేతులతో బౌలింగ్ చేశాడు.మెండిస్ బౌలింగ్‌లో.. అతను వేసే లెఫ్ట్ ఆర్మ్ స్పిన్.. ఆఫ్ స్పిన్‌తో పోలిస్తే కొంత బెటర్‌గా ఉంటుంది. క్రికెట్‌లో బౌలర్ ఎవరైనా చేతులు మార్చి బౌలింగ్ చేయడం చట్టబద్దమే. కానీ బౌలర్ అలా చేయి మార్చిన ప్రతిసారి అంపైర్‌కు చెప్పాల్సి ఉంటుంది. ఒకవేళ రైట్ హ్యాండ్ బ్యాటర్ క్రీజ్‌లో ఉంటే అప్పుడు మెండిస్ తన ఎడమ చేతితో స్పిన్ బౌలింగ్ చేస్తాడు. ఇక లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ బ్యాటింగ్ చేస్తుంటే అతను తన కుడి చేతితో స్పిన్ బౌలింగ్ చేస్తాడు. గతంలో శ్రీలంక క్రికెటర్ హసన్ తిలకరత్నే కూడా రెండు చేతులతో బౌలింగ్ చేసేవాడు.

## అజింక్య రహానే వల్లే యశస్వి ముంబై జట్టును విడిచిపెట్టాడా?

టీమిండియా డేంజరస్ బ్యాటర్ల ఒకరైన యశస్వి జైస్వాల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పుడు ముంబైకి బదులుగా గోవా నుంచి దేశీయ క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. యశస్వి నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముంబై వదిలి గోవాకు వెళ్లాలనే కోరికను వ్యక్తం చేస్తూ యశస్వి జైస్వాల్ మంగళవారం ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. పాలకమండలి వెంటనే యశస్వి అభ్యర్థనను అంగీరించింది. యశిస్వి జైస్వాల్ 2025-26 సీజన్ నుంచి గోవా తరపున ఆడనున్నాడు. అక్కడ యశస్వి జైస్వాల్‌ను కెప్టెన్ గా కూడా నియమించవచ్చు.ఇప్పుడు యశస్వి జైస్వాల్ గురించి కీలక విషయం బయటపడింది. ముంబై కెప్టెన్ అజింక్య రహానేతో గొడవ కారణంగానే యశస్వి జైస్వాల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్ ఆటతీరును ముంబై కెప్టెన్ అజింక్య రహానె ప్రశ్నించడమే ఈ పరిస్థితులకు దారి తీసినట్లు సమాచారం. ఈ ఏడాది ప్రారంభంలో జమ్మూకాశ్మీర్‌తో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్ లో రెండు ఇన్నింగ్స్‌లలోనూ తక్కువ స్కోరుకే ఔటైన తర్వాత ముంబై కెప్టెన్ రహానె, కోచ్ ఓంకార్ సాల్వి యశస్వి కమిట్మెంట్ ను ప్రశ్నించడంతో ఆగ్రహం వ్యక్తం చేశాడని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఆ సమయంలో అజింక్య రహానె కిట్ బ్యాట్‌ను యశస్వి అసహనంతో తన్నినట్లు సమాచారం. ఆ తర్వాత ముంబై చీఫ్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ స్టేట్మెంట్ కూడా యశస్వి జైస్వాల్ కు కోపం తెప్పించింది. 2022లో రహానె వెస్ట్ జోన్ కెప్టెన్ గా ఉన్నప్పుడు యశస్వితో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ సందర్భంగా సౌత్ జోన్ ఆటగాడు రవితేజను జైస్వాల్ ఎక్కువగా స్లెడ్జ్ చేశాడు.

# బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!



బోటి కూర ఒక సంప్రదాయ వంటకం, ఇది గొర్రె లేదా మేక జీర్ణాశయం (పేగులు) నుండి తయారు చేయబడుతుంది. ఇది భారతదేశంతో పాటు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఒక రుచికరమైన వంటకంగా ఆనందిస్తారు. ఈ కూర అంటే కొంతమంది లొట్టలేసుకుంటూ తినేస్తారు. బోటి కూర రుచికి మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. పోషక విలువలు: బోటి కూర ప్రోటీన్లు, విటమిన్లు , ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇది ముఖ్యంగా విటమిన్ బి12, ఐరన్, జింక్ , సెలీనియం యొక్క మంచి మూలం. దీనిలోని అధిక ప్రోటీన్ కణజాలాల నిర్మాణం , మరమ్మత్తుకు సహాయపడుతుంది. అంతే కాకుండా దీనిలోని విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, నరాల పనితీరుకు, డిఎన్ఎ సంశ్లేషణకు చాలా అవసరం. బోటిలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేయడానికి తోడ్పడుతుంది. దీనిలోని జింక్ రోగనిరోధక పనితీరు, గాయం నయం చేయడం, కణాల పెరుగుదలకు తోడ్పడుతుంది. ఇది ఒక యాంటీఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. థైరాయిడ్ పనితీరుకు కూడా ఇది అవసరం. "నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయోచ్చో తెలుసా?" ఆరోగ్య ప్రయోజనాలు: బోటి కూర అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వాటిలో ప్రధానంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలో జింక్ , సెలీనియం సమృద్ధిగా ఉండటం వలన, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బోటిలో ఐరన్ గొప్ప కంటెంట్ రక్తహీనతను నివారించడానికి , చికిత్స చేయడానికి తోడ్పడుతుంది. విటమిన్ బి12 నరాల పనితీరుకు చాలా అవసరం . బోటి ఈ విటమిన్ యొక్క మంచి మూలం . దీనిలోని ప్రోటీన్ , ఐరన్ సమృద్ధిగా ఉండటం వలన, ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. బోటిలో ప్రోటీన్ సమృద్ధిగా ఉండటం వలన, ఇది కండరాల పెరుగుదల , మరమ్మత్తుకు సహాయపడుతుంది. బోటిలో ఉండే విటమిన్ డి , ఖనిజాలు ఎముకలను బలపరుస్తాయి. "ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" ఖనీలివతీవట ఃఎ ముగ్గురు పిల్లల తల్లితో ఎస్సై కామకలాపాలు..! । 5 జాగ్రత్తలు: బోటి కూర రుచికరమైన, పోషకమైన వంటకం. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. దీనిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది, కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు దీనిని మితంగా తీసుకోవాలి. దీనిని వండడానికి ముందు బాగా శుభ్రం చేసుకోవాలి, లేకపోతే ఇది ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఏదైనా ఆహారం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. బోటి కూరను కూడా మితంగా తీసుకోవాలి. మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, బోటి కూరను తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయోచ్చో తెలుసా?

నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి చాలా అవసరం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. నారింజ సాధారణంగా తియ్యగా, కొద్దిగా పుల్లగా ఉంటాయి. అయితే నారింజ విత్తనాలను మనం సాధారణంగా పారేస్తుంటాం. అయితే వీటిల్లోఅనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా? చిన్నవిగా, చేదుగా ఉన్నప్పటికీ, ఈ విత్తనాలు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి. ఇవి మీ ఆరోగ్యానికి వివిధ రకాలుగా సహాయపడతాయి. నారింజ విత్తనాల యొక్క కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం..' ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" 1. రోగనిరోధక శక్తి పెంపు: నారింజ విత్తనాలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన పోషకం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి చాలా ముఖ్యమైనవి. 2. యాంటీఆక్సిడెంట్లు పుష్కలం " గుడ్డులోని పచ్చసొనను పక్కన



పెట్టేస్తున్నారా?.. " నారింజ విత్తనాలలో ఫ్లేవనాయిడ్లు , ఇతర పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు మీ కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి, ఇవి క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దోహదం చేస్తాయి. 3. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: నారింజ విత్తనాలలో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు అవసరం. ఫైబర్ మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు కదలికలను నియంత్రించడానికి , మంచి గట్ బాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. "బీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలుంటే మెంతులు అస్సలు తినొద్దు.. డేంజర్!" ఖనీలివతీవట ఃఎ ముగ్గురు పిల్లల తల్లితో ఎస్సై కామకలాపాలు.. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి: నారింజ విత్తనాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు , విటమిన్ సి చర్మానికి కూడా మేలు చేస్తాయి. అవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించడంలో, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. 5. గుండె ఆరోగ్యానికి మద్దతు : నారింజ విత్తనాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఖనిజం. పొటాషియం గుండె ఆరోగ్యానికి, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడానికి కూడా ముఖ్యం. 6. క్యాన్సర్ నివారణ: కొన్ని అధ్యయనాలు నారింజ విత్తనాలలో ఉండే సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయని సూచిస్తున్నాయి. అయితే, ఈ దిశగా మరిన్ని పరిశోధనలు అవసరం. 7. బరువు నిర్వహణకు సహాయపడతాయి: నారింజ విత్తనాలలో ఫైబర్ , ప్రోటీన్ ఉంటాయి, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మీరు తక్కువ కేలరీలు తీసుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నారింజ విత్తనాలను ఎలా ఉపయోగించాలి: నారింజలను తినేటప్పుడు విత్తనాలను నమలండి. విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి స్మూతీలు, జ్యూస్‌లు లేదా పెరుగులో కలుపుకోవచ్చు. నారింజ విత్తనాల నూనెను కూడా ఉపయోగించవచ్చు. గమనిక: నారింజ విత్తనాలను మితంగా తీసుకోవడం మంచిది. అధికంగా తీసుకుంటే కడుపు నొప్పి లేదా ఇతర జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్యల కోసం వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# గుడ్డులోని పచ్చసొనను పక్కన పెట్టేస్తున్నారా?..

గుడ్డు పోషక విలువలతో నిండిన ఆహారం. ఇది ప్రోటీన్, విటమిన్ ః12, విటమిన్ ఆ, ఇనుము, జింక్, మరియు సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు అందిస్తుంది. గుడ్డు తినడం వల్ల శరీరానికి శక్తి పెరుగుతుంది, మేధస్సు తేలికపరుస్తుంది, ఇమ్యూనిటీ మెరుగుపడుతుంది. ఇది కండరాల పెరుగుదలకు సహాయపడటంతో పాటు, చర్మ ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది. గుడ్డు తినే ముందు శుద్ధిగా ఉడకపెట్టడం లేదా పూర్తిగా వండడం మంచిది. గుడ్డులోని పచ్చ సొన పోషకాల గని. అయితే చాలా మంది కొలెస్ట్రాల్ భయంతో పచ్చ సొనను తినడానికి వెనుకాడుతుంటారు, కానీ నిజానికి పచ్చ సొనలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పోషకాల నిధి: గుడ్డులోని పచ్చ సొనలో విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ డి, విటమిన్ బి12, విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె, ఫోలేట్, కోలిన్, లుటీన్, జియాక్సంతిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పచ్చ సొనలో లభిస్తాయి. ంశ్రీబనీ ఖీవజీట "చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?" విటమిన్ డి: ఎముకల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి మరియు కాల్షియం శోషణకు విటమిన్ డి చాలా అవసరం. విటమిన్ బి12: రక్త కణాల ఉత్పత్తికి మరియు నాడీ వ్యవస్థ పనితీరుకు ఇది అవసరం. విటమిన్ ఎ: కంటి చూపుకు, చర్మ ఆరోగ్యానికి మరియు రోగనిరోధక శక్తికి తోడ్పడుతుంది. విటమిన్ ఇ: ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ కె: రక్తం గడ్డకట్టడానికి మరియు ఎముకల ఆరోగ్యానికి అవసరం. ఫోలేట్: కణాల పెరుగుదలకు మరియు అభివృద్ధికి ఇది చాలా ముఖ్యం. కోలిన్: మెదడు అభివృద్ధికి మరియు నాడీ వ్యవస్థ పనితీరుకు అవసరం. లుటీన్, జియాక్సంతిన్: కళ్ళ ఆరోగ్యానికి ముఖ్యమైన కెరోటినాయిడ్లు, వయస్సు సంబంధిత మచ్చల క్షీణత నుండి రక్షిస్తాయి. గుడ్డు పచ్చ సొనతో కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు: ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "విటమిన్ ఆ ఎంత ఉండాలి? లోపిస్తే ప్రమాదమా?" కంటి ఆరోగ్యం: పచ్చ సొనలో ఉండే లుటీన్ మరియు జియాక్సంతిన్ కళ్ళ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి వయస్సు సంబంధిత మచ్చల క్షీణత (ఒఓఆ) , కంటి శుక్లాలు వంటి సమస్యల నుండి రక్షిస్తాయి. ఖనీలివతీవట ఃఎ మెదడు అభివృద్ధి: పచ్చ సొనలో కోలిన్ ఉంటుంది, ఇది మెదడు అభివృద్ధికి , జ్ఞాపకశక్తికి చాలా అవసరం. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు కోలిన్ చాలా ముఖ్యం, ఇది శిశువు మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది. ఎముకల బలం: పచ్చ సొనలో విటమిన్ డి, విటమిన్ కె , ఫాస్ఫరస్ ఉంటాయి, ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి , ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "బీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలుంటే మెంతులు అస్సలు తినొద్దు.. డేంజర్!" రోగనిరోధక శక్తి: పచ్చ సొనలో విటమిన్ ఎ, విటమిన్ డి , ఇతర పోషకాలు ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి , ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యం: ఒకప్పుడు గుడ్డు పచ్చ సొన కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుందని భావించేవారు, కానీ ఆధునిక పరిశోధనలు గుడ్డులోని కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్



స్థాయిలపై పెద్దగా ప్రభావం చూపదని తేల్చాయి. పచ్చ సొనలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు నిర్వహణ: పచ్చ సొనలో ప్రోటీన్, కొవ్వులు ఉంటాయి, ఇవి కడుపు నిండినట్లుగా ఉంచుతాయి . ఆకలిని నియంత్రిస్తాయి, దీని వలన బరువు నిర్వహణకు సహాయపడుతుంది. చర్మం , జుట్టు ఆరోగ్యం: పచ్చ సొనలో విటమిన్ ఎ, విటమిన్ ఇ , ఇతర పోషకాలు ఉంటాయి, ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి తోడ్పడతాయి. గుడ్డు పచ్చ సొనలో కొలెస్ట్రాల్ ఉంటుందనేది నిజం, కానీ ఆహారంలో ఉండే కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై పెద్దగా ప్రభావం చూపదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో కొలెస్ట్రాల్ ఉత్పత్తిని కాలేయం నియంత్రిస్తుంది. ఆహారంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకున్నప్పుడు, కాలేయం కొలెస్ట్రాల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి, ఆరోగ్యకరమైన వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు తినడం వల్ల ఎటువంటి సమస్య ఉండదు. అయినప్పటికీ, గుండె జబ్బులు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. గుడ్డులోని పచ్చ సొన అనేక పోషకాలతో నిండి ఉంది . ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ భయంతో పచ్చ సొనను విస్మరించకుండా, దాని ప్రయోజనాలను పొందడం మంచిది. రోజుకు ఒక గుడ్డు తినడం ఆరోగ్యకరమైన ఆహారంలో ఒక భాగం కావచ్చు. అయితే, మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# బీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలుంటే మెంతులు అస్సలు తినొద్దు.. డేంజర్!

చాలామంది మెంతులు తినడం ఆరోగ్యం అని భావిస్తారు. మెంతులు తినడం వల్ల నానబెట్టుకున్న మెంతుల నీళ్లు తాగడం వల్ల మన రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గి డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటుందని చెబుతారు. అయితే మెంతులు తినడం అందరికీ మంచిది కాదని కూడా హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మెంతులతో ఆరోగ్యం మెంతులు మనకు ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయో అతిగా తింటే అంతే అనారోగ్య సమస్యలకు కూడా కారణం అవుతాయి. మెంతులు శరీరంలోని చక్కర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని చాలామంది ప్రతిరోజూ ఉదయం మెంతుల గింజలను నానబెట్టిన నీళ్లను తాగుతూ ఉంటారు. "చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?" మెంతులలో పోషకాలు పుష్కలం మెంతులలో ఫైబర్, ప్రొటీన్, కొవ్వు, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. మెంతులు కడుపు సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులను ముఖ్యంగా డయాబెటిస్ ను తగ్గిస్తాయి. అయితే మెంతులు కేవలం చక్కెర తగ్గించడానికి ఉపయోగపడినా, ఇదే సమయంలో శరీరంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి. వీరు మెంతులు తీసుకోకూడదు అధిక రక్తపోటు ఉన్నవారికి మెంతులు తీసుకోవటం మంచిది కాదు. మెంతులు తీసుకోవడం వల్ల మన బీపీ పెరుగుతుంది. అధిక రక్త పోటుతో బాధపడేవారు మెంతులు తీసుకోకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. మెంతులు ఎక్కువగా తీసుకునే వారిలో శ్వాసకోశ సమస్యలు కూడా పెరుగుతాయి. మెంతులు ఎక్కువగా తింటే ఈ అనారోగ్య సమస్యలు మెంతులు ఊపిరితిత్తులకు హానిచేస్తాయి. మెంతులు ఎక్కువగా తీసుకోవడం




ఏ మాత్రం మంచిది కాదు. ఇక గర్భిణీ స్త్రీలు కూడా మెంతులు తీసుకోవడం మానుకోవాలి. గర్భధారణ సమయంలో మెంతులను తీసుకుంటే జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. మెంతులు ఎక్కువగా తినటం వలన వాంతులు, విరేచనాలు,కడుపు ఉబ్బరం, తల తిరగటం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. "వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?" మెంతులు తినే విషయంలో జాగ్రత్త మెంతులు ఎక్కువగా తీసుకునే వారిలో మూత్రం దుర్వాసన వస్తుంది. కనుక మెంతులు తీసుకునేవారు ఈ విషయాలను జాగ్రత్తగా గుర్తుంచుకొని పరిమితంగా తీసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా వీలైతే ఒక ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించి వారి సూచనల మేరకు తీసుకుంటే మంచిది. ఇకపైన పేర్కొన్న అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మెంతులు విషంతో సమానం .. అందుకే వీరు తినకుండా ఉంటే మంచిది.

# మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారో తెలుసా...?

మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారనేది జవాబు చెప్పడం కాస్త కష్టమే. ప్రతి మహిళ తనకు తానే ప్రత్యేకమైనది. వారికి వారికి ఇష్టాలు, అభిరుచులు, జీవనశైలి భిన్నంగా ఉంటాయి. అందుకే ఒంటరిగా ఉన్నప్పుడు వారు చేసే పనులు కూడా వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. అయితే సాధారణంగా మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు చేసే కొన్ని పనులు తమ గురించి, తమ జీవితం గురించి లోతుగా ఆలోచించడానికి ఇది మంచి సమయం. పాటలు పాడటం, కొత్త భాష నేర్చుకోవడం, వంట చేయడం వంటి కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. పెయింటింగ్, రాయడం, డ్యాన్స్ చేయడం వంటి తమకు ఇష్టమైన హాబీలను అనుసరిస్తారు. పుస్తకాలు, మ్యాగజైన్లు చదివి తమ జ్ఞానాన్ని పెంచుకుంటారు. ఆరోగ్యంగా ఉ



ండడానికి వ్యాయామం చేస్తారు. యోగా, వాకింగ్, జిమ్ వంటివి చేయవచ్చు.ఫోన్‌లో మాట్లాడటం, సోషల్ మీడియా ద్వారా కనెక్ట్ అవ్వడం చేస్తారు. ఫేషియల్స్ చేయడం, బాత్ తీసుకోవడం, మసాజ్ చేయించుకోవడం వంటివి చేసి తమను తాము ప్రేమించుకుంటారు. ంశ్రీబనీ ఖీవజీట "జనవరి 4 నుంచి ఈ రాశులకు అద్భుత మహా రాజయోగం పట్టుకుంది" ప్రకృతిలోకి వెళ్లడం, కొత్త ప్రదేశాలను చూడడం చేస్తారు.వంట చేయడం నేర్చుకోవడం లేదా కొత్త రెస్టారెంట్లను ప్రయత్నించడం చేస్తారు. పెయింటింగ్, రాయడం, ఫోటోగ్రఫీ వంటి సృజనాత్మక పనులు చేస్తారు. మహిళలు ఒంటరిగా ఉండటం అనేది ఒక బలహీనత కాదు, బదులుగా ఒక అవకాశం. ఈ సమయాన్ని తమను తాము అర్థం చేసుకోవడానికి, వ్యక్తిగతంగా పెరగడానికి ఉపయోగించుకోవచ్చు.మొత్తం మీద, మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారు అనే ప్రశ్నకు ఒకే జవాబు లేదు. ప్రతి మహిళ తనకు తానే ప్రత్యేకమైనది. వారు తమకు నచ్చిన విధంగా తమ జీవితాన్ని గడపవచ్చు.




# సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ



స్టార్ హీరో ఆర్. మాధవన్ ప్రధాన పాత్రలో ఫేమస్ సైంటిస్ట్, ఇంజనీర్ గోపాలస్వామి దొరైస్వామి నాయుడు బయోపిక్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కూతురు శివానీ రాజశేఖర్ ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జూన్ నుంచి శివానీ రాజశేఖర్ జీడీ నాయుడు మూవీ షూటింగ్ లో పాల్గొననున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మాధవన్ తో కలిసి శివానీ స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. శివానీ గత సినిమాలను చూసిన దర్శకనిర్మాతలు ఈ పాత్రకు శివానీ అయితేనే న్యాయం చేస్తుందని భావించి ఆమెను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జీడీ నాయుడు బయోపిక్ లో శివానీ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఆమె కెరీర్లోనే ఈ సినిమా ఓ మైల్ స్టోన్ గా నిలుస్తుందని చెప్తున్నారు. ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, కల్కి సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన శివానీ తర్వాత 2 స్టేట్స్ మూవీతో హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శివానీ ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో మంచి ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాకు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించనున్నారు. ఇక గోపాలస్వామి దొరస్వామి నాయుడు కోయంబత్తూర్ లోని రైతు కుటుంబంలో పుట్టారు. ఆయన పెద్దగా చదువుకోకపోయినా ప్రయోగాలపై ఉన్న ఇంట్రెస్ట్ తో పలు రంగాల్లో తన సత్తా చాటి ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేశారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటర్ ను కనిపెట్టింది ఈయనే. హోటల్ సర్వర్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన ఎలక్ట్రిక్ ఫీల్డ్ లో విప్లవాన్ని సృష్టించారు. సొంతంగా ప్రయోగాలు చేస్తూ ఎన్నో ఆవిష్కరణలు చేసిన ఆయన్ను మిరాకిల్ మ్యాన్, ఎడిసన్ ఆఫ్ ఇండియా, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూర్ అని పిలుచుకుంటూ ఉంటారు. ఇప్పుడు ఆయన బయోపిక్ ను తెరకెక్కిస్తుండగా అందులో మాధవన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ఆల్రెడీ గతంలో రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ సినిమా ద్వారా నంబి నారాయణన్ జీవితాన్ని తెరకెక్కించి అందులో నటించి ఆ సినిమాకు నేషనల్ అవార్డు అందుకున్న మాధవన్, ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో నటిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రియమణి, యోగిబాబు, జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# బాలీవుడ్ ఫోకస్ మొత్తం వారిపైనే!

: రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించిన శ్రీలీల ప్రస్తుతం తెలుగుతో పాటూ తమిళ, హిందీ సినిమాలతో చాలా బిజీగా ఉంది. బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తున్న సినిమాలో శ్రీలీల నటిస్తోంది. ఈ సినిమాతోనే శ్రీలీల బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఆల్రెడీ ఈ మూవీ నుంచి చిన్న గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. గ్లింప్స్ చూశాక కార్తీక్ ఆర్యన్, శ్రీలీల నటిస్తున్న సినిమా ఆషికి3 అని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే శ్రీలీల తన బాలీవుడ్ హీరో తో ప్రేమలో ఉందని కొన్నాళ్ల నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అందులో నిజమెంతన్నది పక్కన పెడితే బాలీవుడ్ మీడియాలో ఇలాంటి వార్తలు రావడం చాలా సహజం. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్, శ్రీలీల ఇద్దరూ అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో బిజీగా ఉన్నారు. ఈ సినిమా సెట్స్ నుంచి లీకైన పిక్స్ చూస్తుంటే సినిమాలో శ్రీలీల,



కార్తీక్ ఆర్యన్ మధ్య కెమిస్ట్రీ నెక్స్ట్ లెవెల్ లో వర్కవుట్ అయినట్టు తెలుస్తోంది. ఆ ఫోటోల్లో కార్తీక్, శ్రీలీల బైక్ పై ఉన్న ఫోటోలు సెట్స్ నుంచి బయటకు రాగా ఆ ఫోటోల్లో ఇద్దరి జంట చూడముచ్చటగా అనిపిస్తోంది. మూవీలో కూడా వీరి మధ్య కెమిస్ట్రీ చాలా బాగా కుదిరిందని యూనిట్ సభ్యులు చెప్తున్నారు. అయితే ఈ మూవీకి ఇంకా టైటిల్ ను మాత్రం ఫిక్స్ చేయలేదు. కానీ లీకైన ఫోటోలు చూసి నెటిజన్లు మాత్రం ఆషిఖీ2 తో కంపేర్ చేసి చూస్తూ ఇది ఆషికి3 సినిమా అంటున్నారు. ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ లాంగ్ హెయిర్, పెరిగిన గుబురు గడ్డంతో చాలా రఫ్ అండ్ రగ్గ్‌డ్ లుక్ లో కనిపిస్తుంటే శ్రీలీల మాత్రం చాలా క్యూట్ గా స్టైలిష్ లుక్ లో కనిపిస్తోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ను డిసైడ్ చేసి అనౌన్స్ చేసే వీలుంది. కాగా లీకైన ఫోటోల్లో కార్తీక్, శ్రీలీల మధ్య కెమిస్ట్రీ ఇప్పుడు బీటౌన్ లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.

# ఇరాన్, కెనడా, హాకాంగ్ లో వీరమల్లు!



పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న 'హరిహర వీరమల్లు' రిలీజ్ తేదీ ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 9న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా స్పీడందు కున్నట్లు కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ పై కొంత షూటింగ్ మినహా టాకీ అంతా పూర్తయింది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ కూడా పెద్దగా గ్యాప్ తీసుకోకుండానే మొదలు పెట్టారు. పీరియాడిక్ సోషియా ఫాంటసీ చిత్రం కావడంతో సీజీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు మూడు దేశాల్లో జరుగుతున్నట్లు తెలిసింది. ఇరాన్, కెనడా, హాకాంగ్ లో సీజీ పనులు జరుగుతున్నాయని యూనిట్ వర్గాల నుంచి తెలిసిందే. మూడు లోకేషన్లలో ఒకే కంపెనీకి ఈ బాధ్యతలు అప్పగించారట. ఒకో చోట ఏక కాలంలో ఒకేసారి సీజీ వీలుపడని నేపథ్యంలో వర్క్ ని ఇలా స్ప్లిట్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే కొంత వర్క్ హైదరాబాద్ , చెన్నై స్టూడియోల్లో కూడా చేస్తున్నారుట. పవన్ కళ్యాణ్ సినిమాకి సంబంధించి ఇంతవరకూ ఏ సినిమాకు ఇన్ని దేశాల్లో సీజీ జరగలేదు. ఇప్పటి వరకూ ఆయన చేసిన చిత్రాలన్నీ రొటీన్ కమర్షియల్ చిత్రాలు కావడంతో ఆ ఛాన్స్ రాలేదు. వీరమల్లు పూర్తిగా పీరియాడిక్ స్టోరీ కావడంతో సీజీ కి ప్రాధాన్యత ఏర్పడింది. విజువల్ ఎఫెక్ట్స్ ఏ సినిమాకైనా కీలకం. యాక్షన్ సన్నివేశాల్లో సహజత్వాన్ని హైలైట్ చేసేది అదే. మరి 'వీరమల్లు' లో యాక్షన్ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచుతాయో చూడాలి. ఈ సినిమాకి ఇంకా పవన్ కళ్యాణ్ కొన్ని రోజులు డేట్లు ఇవ్వాల్సి ఉంది. ఆ పార్ట్ కి సంబంధించి షూటింగ్ పూర్తి చేయాలి. అవసరం మేర అక్కడా సీజీ వర్క్ ఉంటుంది. మరి పవన్ హెక్టిక్ షెడ్యూల్ నడుమ డేట్లు ఎప్పుడు కేటాయిస్తారో చూడాలి.

# బావ సలహాను ఫాలో అవుతున్న నితిన్

నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్ సినిమా మార్చి 28న రిలీజై మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటూ థియేటర్ల దగ్గర కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. రిలీజైన నాలుగు రోజులకే మ్యాడ్ స్క్వేర్ బ్రేక్ ఈవెన్ అయిపోయి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికే రూ.75 కోట్లు పైగా గ్రాస్ వసూలు చేసిన మ్యాడ్ స్క్వేర్ ఈ వీకెండ్ లోపే రూ.100 కోట్ల మార్క్ ను టచ్ చేస్తుందని మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. – 'హిట్–3' దర్శకుడి ఆవేదన సబబే కదా మ్యాడ్ స్క్వేర్ ఘన విజయం అయిన కారణంగా చిత్ర యూనిట్ ఇవాళ సక్సెస్ మీట్ ను ఘనంగా ఏర్పాటు చేసింది. ఈ సక్సెస్ మీట్ కు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ చీఫ్ గెస్టుగా రానున్నాడు. ఎన్టీఆర్ ఈ ఈవెంట్ కు రావడానికి రెండు రీజన్స్ ఉన్నాయి. అందులో మొదటిది నార్నే నితిన్, ఎన్టీఆర్ కు స్వయానా బావ మరిది అవడం అయితే రెండోది నాగ వంశీకి ఎన్టీఆర్ కు ఉన్న బాండింగ్. ఎన్టీఆర్ తన ఫేవరెట్ హీరో అని నాగవంశీ సందర్భం వచ్చినప్పుడల్లా చెప్తుంటాడు. అంతేకాదు త్వరలోనే తన బ్యానర్ లో ఎన్టీఆర్ తో ఓ ప్రాజెక్ట్ చేయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నాడు. దీంతో పాటూ ఎన్టీఆర్ ఓ సినీ ఈవెంట్ లో కనిపించి చాలా రోజులైంది. దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్ క్యాన్సిల్ అవడంతో ఫ్యాన్స్ ను కలుసుకోలేకపోయాడు ఎన్టీఆర్. అందుకే ఈ ఛాన్స్ ను వదులుకోవాలనుకోవడం లేదు ఎన్టీఆర్. ఫ్యాన్స్ కూడా ఈ ఈవెంట్ కు తారక్ వస్తున్నాడని తెలిసి తెగ ఆనందిస్తున్నారు. ఇక అసలు విషయానికొస్తే నార్నే నితిన్ కెరీర్ స్టార్ట్ చేశాక ఇప్పటివరకు చేసిన సినిమాలు మ్యాడ్, ఆయ్, మ్యాడ్ స్క్వేర్. ఈ మూడు సినిమాలతో మంచి హిట్లు అందుకుని హ్యాట్రిక్ కొట్టాడు నితిన్. హ్యాట్రిక్ తర్వాత చేయబోయే సినిమాలు కూడా ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని ట్రై చేస్తున్న నితిన్ కు ఎన్టీఆర్ సలహాలు కూడా కచ్చితంగా ఉంటాయి. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ తన బావమరిదికి ఒక సలహా ఇచ్చాడట. ఇక ముందు కూడా నితిన్ ను రొమాంటిక్ ఎంటర్టైనర్లే చేయమని ఎన్టీఆర్ చెప్పాడట. వరుస హిట్లు వచ్చాయి



# శ్రీవిష్ణు ,సింగిల్.. కలర్ఫుల్ మెలోడిగా 'శిల్పి ఎవరో'

టాలీవుడ్ ఇండస్ట్రీలో డిఫరెంట్ కంటెంట్ సినిమాలతో ప్రయోగాలు చేసే అతికొద్ది మంది హీరోలలో శ్రీవిష్ణు ఒకరు. ఇప్పుడు మరోసారి ప్రేమ కథలో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడు. 'చసింగిల్' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా ఓ డిఫరెంట్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఉండనుందని తెలుస్తోంది. ప్రేమకు దూరంగా ఉండమంటూ చెప్పే వ్యక్తి చివరికి ప్రేమలో పడతాడా..? అనే ఆసక్తికరమైన కథతో తెరకెక్కుతోంది ఈ సినిమా. కార్తిక్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కథానాయికలుగా కేతికా శర్మ, ఇవానా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరీలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే పోస్టర్లతో అందర్నీ ఆకట్టుకున్న ఈ సినిమా నుంచి తాజాగా 'శిల్పి ఎవరో' అనే లిరికల్ మెలోడీ పాట విడుదలైంది. విశాల్ చంద్రశేఖర్ అందించిన ఈ మెలోడీగా హార్ట్ ను టచ్ చేసేలా ఉంది. యాజిన్ నజీర్ ఆలపించిన ఈ పాటకు శ్రీమణి సాహిత్యం అందించారు. వయలిన్ వాయిద్యం ప్రధానంగా వినిపించే ఈ పాట ఓ శాంతమైన ప్రేమ స్పర్శను కలిగిస్తుంది. పాటలో వినిపించే సంగీతం, మాటలు ప్రేమలో కొత్త హాయిని తీసుకొస్తున్నాయి. శ్రీ విష్ణు పాటలో తన నటనతో, చూపులోనూ కనిపించే నిజమైన ప్రేమతో ఆకట్టుకుంటున్నాడు. కథానాయికలతో అతని కెమిస్ట్రీ చక్కగా వర్కౌట్ అయ్యింది. కేతికా శర్మ, ఇవానా ఇద్దరూ కలర్‌ఫుల్ వేషధారణతో పాటకు అందాన్ని తక్కువేంటి.. పెంచేశారు. స్టెప్స్, లోకేషన్లు, లైటింగ్ అన్నీ ఈ మెలోడీకి ఒక మంచి ఫీల్ ను తీసుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటను నెట్‌లో చూసినవారు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ తనదైన మ్యూజిక్ టచ్‌ను చూపించాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. పాటకు వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే, సినిమా మీద ఉన్న అంచనాలు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. సురేష్ గోపి ఫుల్ ఫైర్.. మొత్తానికి 'శిల్పి ఎవరో' పాట 'సింగిల్' సినిమాకు సరైన లాంచ్‌గా నిలిచింది. మెలోడీ ప్రేమికుల మనసులు దోచే ఈ పాట... కథలోని ఎమోషన్‌ను ఎలివేట్ చేయగలదనే నమ్మకం మేకర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. మే 9న సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ పాట మరింత హైప్‌ను తీసుకొస్తోంది. మరి ఈ పాట ఆకట్టుకున్నట్లే సినిమా కూడా ఆ స్థాయిలో అలరించగలుగుతుందేమో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**